GOLKONDA PATRIKA
Hyderabad Dn.

సంపుటి 9 ... సంచిక 223
వెలలు 4 ... వెల 0-1-0
హైద్రాబాద్ ... మంగళవారం
11—9—1956

తెలంగాణా జాతీయ దిన పత్రిక

Estd 1925 RegH45

గోలకొండ పత్రిక

సంపాదకుడు: ఎన్. నరోత్తమరెడ్డి ఎం. ఏ.

11/9/56
100291

రాజ్యసభలో రాజ్యాంగ సవరణబిల్లు

న్యూఢిల్లీ, సెప్టెంబరు 10: రాజ్యసభలో నేడు హోం వ్యవహారాలమంత్రి శ్రీ బి-ఎన్- దాతార్ రాజ్యాంగ (పదవ సవరణ) బిల్లును ప్రతిపాదించారు. విదర్భ, మరాట్వాడా, మహారాష్ట్ర సౌరాష్ట్ర, కచ్, గుజరాత్‌లలో ప్రత్యేక అభివృద్ధి సంఘాల్ని నెలకొల్పడానికి గవర్నర్‌కు అధికారం యివ్వబడిందన్నారు. ఈ సంఘాలు పనిచేసే విధానం పైనివేదిక ప్రతిపాటా అసెంబ్లీలో ప్రతిపాదించబడాలి. రెండు రాష్ట్రాలకు ఒకే గవర్నరును నియమించడానికి కూడ ఆ రాష్ట్రాలకు యిష్టమైతే అవకాశమున్నదని దాతార్ అన్నారు.

రేపే పాకిస్తాన్ నూతన ప్రధానిగా సుహ్రావర్దీ ప్రమాణ స్వీకారం

మంత్రివర్గాన్ని ఏర్పాటుచేయవలసిందిగా ప్రతిపక్షనాయకునికి ప్రెసిడెంట్ మీర్జా ఆహ్వానం

ఉద్యోగుల జీతాల పునర్విచారణకు పే కమిషన్ ఏర్పాటు అవసరమే

ఆంధ్రప్రదేశ్ నిర్మాణానంతర సమస్యలను ప్రస్తావించి ముఖ్యమంత్రి వివరణ



హైదరాబాద్, సెప్టెంబర్ 10

ప్రభుత్వోద్యోగుల పేస్కేళ్ళలో ఒక సమానత్వాన్ని సాధించేందుకు నవంబరు తర్వాత ఏర్పడే ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కొత్తగా తీసుకోబడే ఉద్యోగుల నిమిత్తం ఒక పే కమిషన్‌ను ఏర్పాటు చేయవలసి ఉంటుంది. అని యీవేళ రాష్ట్ర ముఖ్యమంత్రి డా॥ బూర్గుల రామకృష్ణరావుగారు విలేఖరుల గోష్ఠిలో తెలిపారు.

రాష్ట్ర విభజనతో మైసూరు రాష్ట్రానికి పోవలసి ఉన్న హైదరాబాద్ ఉద్యోగుల జీతాల స్థాయిని గురించి మైసూరు ప్రభుత్వం నేడు విధంగా ప్రకటలు చేస్తున్న విషయం నేటిగోష్ఠిలో ప్రస్తావించబడగా ముఖ్యమంత్రి రామకృష్ణరావుగారు ఇలా అన్నారు.

హైదరాబాద్‌లో కానిస్టేబుల్లు నెలకు 35 ఉద్యోగులు. ఆంధ్రరాష్ట్రంలో వారు నాన్ గజిటెడ్ ఉద్యోగులే. అందువల్ల మైసూరు, బొంబాయి రాష్ట్రాలుకూడా ప్రస్తుత హైద్రాబాద్ ఉద్యోగులకు యిచ్చే జీతాలనే ఇవ్వాలంటే పేకమిషన్‌లను ఏర్పరచుకొని ప్రభుత్వోద్యోగుల జీతాలను పునర్వ్యవస్థీకరించాల్సి ఉంటుంది. అసలు యీ జీతాల స్కేలు ఎలా నిర్ధారించాలా అన్న సమస్యను అంతర రాష్ట్ర మంత్రివర్గ కమిటీ ఆలోచిస్తున్నది. అంతటా సమానంగా ఉండవలసిన అవసరం ఉంటుంది. కాబట్టి అలా సమాన వేతనాలను కమిటీ నిర్ధారించడమో లేదా ఒక నిర్ణీతమైన ఆదేశాన్ని యివ్వడమో సంభవించవచ్చునని ముఖ్యమంత్రి అన్నారు.

హైద్రాబాద్ రాష్ట్రానికి గల జాతీయ ఋణం విషయాన్ని విలేఖరులు ప్రశ్నించగా మొత్తం వివరాలతో సహా ఆస్తి అప్పుల నివేదిక కేంద్రానికి పంపబడిందని కేంద్ర నిర్ణయం నవంబరు 1 లోగా అందగలదని ఆయన జవాబిచ్చారు. అందుకు సంబంధించి కార్యాలయ్యే నిబంధనల ప్రకారం పని ప్రారంభమౌతుంది.

ఇక మంత్రుల జీతాలు, శాసనసభ్యుల జీతాలను గురించి నవంబరు 1 తర్వాత సమావేశమయ్యే ఆంధ్రప్రదేశ్ శాసనసభ నిర్ణయాలు చేస్తుందని కూడా ఆయన అన్నారు.

నాయకుని ఎన్నిక

ఆంధ్ర - తెలంగాణల సంయుక్త శాసనసభ కాంగ్రెస్ పార్టీ నవంబరు 1 తర్వాత మొదటివారంలో సమావేశమై శాశ్వతిక వ్యవధికోసం నాయకుని ఎన్నుకొంటుంది. తానుమాత్రం జనరల్ ఎన్నికలలోపార్లమెంటు సీటుకు పోటీ చేయాలనుకుంటున్నానని ముఖ్యమంత్రి అన్నారు. ఇటువంటి అంతుతేలని పరిస్థితులలోనే రాజకీయ పక్షాలు తమ భవిష్యత్తుకు పథకాలు వేస్తారు అని ఆయన ధాటిగా అన్నారు కూడా.

సంతకాల ఉద్యమం

ఆంధ్రలో సాగుతున్న సంతకాల ఉద్యమాన్ని గురించి కూడా విలేఖరులు ముఖ్యమంత్రిని ప్రశ్నించారు. వ్యక్తిగతంగా తాను ఇటువంటి సంతకాల ఉద్యమం అభిలషణీయం కాదన్న అభిప్రాయంలో ఉన్నట్లు రామకృష్ణారావుగారు అన్నారు. అయినా సంతకాలఉద్యమం ఇప్పుడు సాగడంలేదనుకుంటాను అని పేర్కొంటూ ఆయన ముశాలు ఉన్నమాట నిజమే యిది కాదని కష్టమూ సుఖమూ లాభం లేదు, శాసన సభ్యులు వారి నాయకుల సమావేశాలు జరుగుతున్నాయి, ఈ రకమైన ప్రచారాన్ని ఆపకపోతే కూడా అని అన్నారు.

సరిహద్దు వ్యవహారాలు

ఆయన సరిహద్దు సర్దుబాట్లను గురించి ప్రస్తావించి హైద్రాబాద్ రాష్ట్రానికి సంబంధించినంతవరకు రాజాపూర్, కిన్వట్ తాలూకాలు (అదిలాబాద్ జిల్లా) మరాట్వాడాకు పోవాలనీ, భాల్కీ, నంతపూర్, ఔరద్ తాలూకాలు (బిదర్ జిల్లా) మరాట్వాడాలోచేర్చాలనీనిర్ణయింపబడిందనీ ఎక్కడైనా జనాభా లో అధికభాగం ఒక భాష మాట్లాడుతుంటే అభాగాలను సర్కిల్‌వారీగా సర్దుబాటు చేయడం జరగాలనీ అయినా ఈసమస్యలు కోరకానివిగా తయారుకాకూడదని తెలిపారు. రాజోలిబండా హెడ్ వర్క్సు కు చెందిన 19 గ్రామాలను బదలాయించడాన్ని పేర్కొని ఇక ఇందుకు వేరే పరిష్కారమార్గంలేదని ఆయనన్నారు హెడ్‌వర్క్సుపద్దగల అయిదుగ్రామాలు మాత్రమే కన్నడ గ్రామాలు, మిగిలిన 14 గ్రామాలు తెలుగు గ్రామాలే గనుక ఈ 19 గ్రామాలుఆంధ్ర పక్షానికుకావాలి అని ముఖ్యమంత్రి అభిప్రాయం వెల్లడించారు.

కార్మిక రంగం

ఆయన రాష్ట్రంలో కార్మిక పరిస్థితిని గురించి సమీక్షిస్తూ 17 వ తేదీన తలపెట్టబడిన సమ్మె, పూర్తిగాఅల్లరి చేయాలన్న ఉద్దేశంతో తప్ప వేరే లక్ష్యంకోసం కాదనిఅన్నారు. నేతన నిర్ణాయకసంఘాల నివేదికలను ఎన్నాళ్ళయినా ప్రభుత్వం అమలు జరుపకుండా కాలయాపన చేస్తున్నదన్న ఆరోపణనాయన ఖండించి, పైగా పక్షపాత నిపాత్సుల విషయంలో సంఘసభ్యులమధ్య ఏకాభిప్రాయం కుదరడంలేదన్నారు. మరియు పరిస్థితులలో ప్రభుత్వం ఆ నివేదికపై ఆధారంగా ఏమిచర్యలు తీసుకోగలదు గనుక? ఒక ప్రాతిపదిక నిపాత్సుల విషయంలో వేతన నిర్ణాయకసంఘాల అధ్యక్షుని అభిప్రాయాన్ని మన్నించి ప్రభుత్వం జీతాలు 26 రూపాయలకు తక్కువఉన్నవారి వేతనాలకు అడహాక్ కాస్టాలిక పెచ్చింపును మంజూరు చేసింది. అనేక ప్రయోజనాలు వ్యవస్థలు వేసినిక్ జీతాన్నియథాతథంగా ఐ-జి-లోఇవ్వడానికి అంగీకారాన్ని తెలిపినట్లు రామకృష్ణారావుగారు అన్నారు. నిర్బంధభీమాపథకం, గృహనిర్మాణ వ్యవహారాలు అనేక యితరాంశాలను గురించి ఆలోచించవలసి ఉన్నందున ప్రభుత్వం ఆ విధంగా వెంటనే అంగీకారం తెలుపజాలదు అన్నింటిని ప్రభుత్వం అమలుజరుపి ఒక ఆదర్శప్రాయవ్యవస్థగా ఉండాలని అభ్యర్థించడం తప్ప వేరేగాని ఆ విధముగా ప్రభుత్వం నిర్వహింపడకూడదు అనే విషయం అని ముఖ్యమంత్రి అన్నారు.

అనలు పైగా దేశంలో ప్రధ్యాల్పజీవనానికి జీతాల్ని పెంచి-జి-లోకి మార్చడం కష్టానికి కారణమని కార్మికులు వాదిస్తారు. అదినేను ఒప్పను. రాష్ట్ర యంత్రాంగం రాష్ట్రవిభజన వ్యవహారాల్లో మునిగి తేలుతున్నది. ఈపరిస్థితిలో సమ్మెతల పెట్టడమంటేక్లిష్టతనుచూపించి ఏదో బలవంతాన నిర్ణయాలకు తేవడమన్న మాటే. అందుకని ఈ సమ్మెపట్లప్రభుత్వంకూడా తీవ్రమైన నిర్దిష్టాభిప్రాయానికి రావలసి వచ్చింది. అత్యవసర సర్వీసులైతే ఇక ప్రజలకు ఏ మాత్రం కష్టనష్టాలు కలుగకుండా ప్రభుత్వం నిర్వహించడం అవసరమే.

కార్మికులకు విజ్ఞప్తి

కార్మికులు కూడా సాధారణ పౌరులే. ఇతర పౌరుల మీద అధిక పన్నుల భారం వేసి జీతాల్ద్వారా తాము లాభం పొందాలన్న దృక్పథం ఉండరాదు అని ముఖ్యమంత్రి నేడు వెల్లడించారు.

అనలు వేతనాల విషయం సమగ్రంగా ఆలోచించే నిమిత్తం ఒక కమిటీ ఏర్పాటు కావలసి ఉంటుందని ఆ విషయం వచ్చే మంత్రివర్గ సమావేశంలో నిర్ణయింపబడుతుందని రామకృష్ణారావుగారు పేర్కొన్నారు. ఇంతకన్నా ఆయన వివరాలు చెప్పలేదు.

ఒకే విధమైన పరిపాలనా విధానం కూడదు

క్రమేణా అది మారుతుండాలని ప్రధానినెహ్రూ వివరణ

పంచవర్ష ప్రణాళికల్ని జయప్రదంగా అమలు జరపడం అతిముఖ్యం

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 10

దేశంలో ఒకే విధమైన పరిపాలనా వ్యవస్థను ఎల్లకాలం నిలపాలని తాను వాంఛించడం లేదనీ, అయితే పనిని ఎంత తొందరగా పిలయితే అంత తొందరగా నిర్వహించడమనేదే తమ ధ్యేయమనీ ప్రధాని నెహ్రూ నేడు ప్రకటించారు. పంచవర్ష ప్రణాళికల్ని జయప్రదంగా అమలు జరిపే పరిపాలనా యంత్రాంగం మనకు కావాలని కూడా ఆయనన్నారు.

లోక్ సభలో ఎప్లిబై నివేదికపై జరుగుతున్న చర్చలో శ్రీనెహ్రూ సమాధానం యిస్తూ "సమాజ అవసరాన్ని సంతరించే కొలదీ క్రమేణ పరిపాలనా వ్యవస్థను మార్చాలి" అన్నారు.

ప్రధానినెహ్రూ తన ప్రసంగంలో యింకా యిలా అన్నారు: "గత ఒకటి రెండేళ్ళలో మనం మన అధికారాల్ని సక్రమంగా వినియోగిస్తున్నాము. ఎప్లిబై నివేదికలో శీఘ్రంగా విస్తృతపరచిన ఆర్థికశాఖ మరికొన్ని యితర శాఖల వివిధ శాఖలలోని ఆర్థిక సలహాదార్లకు అధికారాల నిస్తున్నది. క్రమంగా యిది మారాలి, ఎక్కువ ఆర్థిక మార్పులు లేని విధంగా అట్టి మార్పులు క్రమేణా రావాలి.

పార్లమెంటు సభ్యులు సమావేశమై ఈ నివేదికలోని విషయాల్ని చర్చించాలి. వచ్చే సమావేశంలో మరింత వివరంగా చర్చించ గలం.

"మనకు కావలసింది మంచి పరిపాలనా వ్యవస్థ. ఈ నివేదికపై జరిగిన చర్చనుచూస్తే వివిధ అంశాలను ఎదుర్కొనడం మనకు మరేమీ కష్టమించలేదు. ఆ నివేదికలో ఆర్థికశాఖ మరికొన్ని శాఖలు విమర్శించబడినవి. ఎప్లిబై విమర్శనం మేము ఆహ్వానించాము. ఎప్లిబైకు అమెరికాలోనేగాక అనేక విదేశాలలో చక్కని పరిపాలనాసమర్థనం ఉందనడంలో సందేహము లేదు భారతదేశపు అవసరాల్ని మనం విశదంగా ఎదుర్కొనగలం అనేవిషయం పైనే యీ విమర్శలన్ని ఆధారపడి ఉన్నవి. అనివిశదమన్నా భారతదేశంలోని పరిపాలనావ్యవస్థ మరే దేశానికి తీసిపోనంత ఉన్నత స్థాయిలో ఉంది.

"ఎప్లిబై నివేదిక వలన మనం ఉద్రిక్తులం కారాదు. మన పరిపాలనా వ్యవస్థ బాగు"పడాలని అయిన కోరుతున్నాము.

ఇద్దరు ముగ్గురి విషయం లేదని ఖండువులు గోలపెడుతున్నారు గాని మళ్ళీకవాలు ఇక దొరికినట్లు వార్తలు రాలేదని తెలిపారు. ప్రధాని నెహ్రూ కొనుండి 25 లేదా చెక్కు చేరినట్లుకూడా ఆయనఅన్నారు. రైల్వే అధికారుల నిర్లక్ష్యంవల్లనే ఈ ప్రమాదం సంభవించిందని తేలితేగాని న్యాయవిచారణ జరిపించే అవసరం లేదనికూడా ఆయనపేర్కొన్నారు. కూలిపోయిన మరెన 1916లో కట్టారనీ దాని బాగోగుల విషయం శ్రద్ధతీసుకొంటూనే ఉన్నామనీ అయినా అది కూలిపోయిందనీ ముఖ్యమంత్రి అన్నారు.

తిరిగి మరో మంత్రివర్గాన్ని ఏర్పాటు చేయడానికి మహ్మదలీ నిరాకరణ

కరాచీ, సెప్టెం 10

పాకిస్థాన్ ప్రెసిడెంటు మేజర్ ఇస్కందర్ మీర్జా మంత్రివర్గాన్ని ఏర్పాటు చేయవలసిందిగా అవామీలీగ్ నాయకుడు శ్రీ హెచ్.ఎస్. సుహ్రావర్దీని నేడు కోరారు. శ్రీ సుహ్రావర్దీ దానికి అంగీకరించారు. నేటిఉదయం, సాయంత్రం కూడ ప్రెసిడెంటు మీర్జాను కలిశారు. ఆయన బుధవారం ఉదయం ప్రధానిగాప్రమాణస్వీకారం చేయవచ్చునని తెలుస్తున్నది.

గతశనివారంనాడు ప్రధానమంత్రి శ్రీ మహమ్మదలీ రాజీనామా ఇచ్చారు తిరిగి మంత్రివర్గాన్ని ఏర్పాటుచేయవలసిందిగా ప్రెసిడెంటు తిరిగి మహమ్మదలీని కోరారు. కాని ఆయన దానికి తన అశక్తతను ప్రకటించగా ప్రెసిడెంట్ జాతీయశాసనసభలోని పక్షతిపక్ష నాయకుడయిన శ్రీ సుహ్రావర్దీని మంత్రివర్గాన్ని ఏర్పాటుచేసే అవకాశాల్ని పరిశీలించవలసిందిగా కోరారు.

అవామీలీగ్‌కు జాతీయ శాసనసభలో 14 గురు సభ్యులుఉన్నారు. 8 గురు ముస్లిమేతర సభ్యులు దాన్ని సమర్థించడంతో మొత్తంబలం 24 కు పెరిగింది. సభలో పూర్తిమెజారిటీని పొందడానికై అది 27 గురు సభ్యులు గల రిపబ్లికన్ పార్టీ సహకారాన్ని కోరాలి. సభలోని మిగిలిన పార్టీయైన ముస్లిలీగ్‌బలం 10 మాత్రమే.

ప్రెసిడెంటు హౌస్‌నుండి వెలువరించబడిన ఒక ప్రకటనలో మహ్మదలీ పాకిస్థాన్‌కు చేసినసేవలను ప్రెసిడెంటు కొనియాడారు.

ఒక మహ్మదలీ ప్రకటనలో తిరిగి మంత్రివర్గాన్ని ఏర్పాటు చేయవలసిందిగా ప్రెసిడెంటు తనను ఆహ్వానించినందుకు కృతజ్ఞతలు తెలిపారు. అయితే తాను అలాచేయలేనన్నారు.

మహమదలీ రాజీనామా ఆమోదం

ముస్లింలీగ్ కార్యవర్గం నేడు సమావేశమై మహమ్మదలీ రాజీనామాను ఆమోదించినది. రేపుకూడా కార్యవర్గం సమావేశ మౌతుంది.

అతావుర్ రహమాన్ ఖాన్

తూర్పు పాకిస్థాన్ ముఖ్యమంత్రి అతావుర్ రహమాన్ ఖాన్ మరిద్దరు మంత్రులతో సహా రేపు ఢాకానుండి కరాచీకి వస్తున్నారు.

అయిన తూర్పు పాకిస్థాన్‌కు యింకా ఎక్కువ అధికారాన్యాయిస్తామంటే నరఘాతం చేయాలని కేంద్రాన్ని కోరుతారట.

తప్పతాగిన మాజీమంత్రిఅరెస్ట్

కోటాయాలా, సెప్టెంబరు, 10

పెప్సూ రాష్ట్ర మాజీ ఉపమంత్రి శ్రీమలిక్ ఇందర్ సింగ్‌ను నిన్న స్థానిక పోలీసు వారు అరెస్టు చేశారు. శ్రీ సింగ్ నిన్న లైసెన్సు లేని ఒక బార్ నివాస గృహంలో మత్తెక్కునట్లు మద్యపానం సేవించి బయట తూలుతూ ఉండగా పోలీసులుపంజాబ్ ఆబ్కారీచట్టం 61 సూత్రము ప్రకారం అరెస్టు చేశారు. వీరితోపాటు వీరి అనుచరులను ఇతర కాంగ్రెస్ కార్యకర్తలు, శ్రేయోకులు ఉదయ సింగ్, కరన్‌సింగ్, రాజ్ సింగ్, బిహారీసింగ్‌లతో సహా హోటల్ యజమానిని కూడ అరెస్టు చేశారు.

అంధ్రప్రదేశ్ శాఖాధిపతుల నియామకం

సమాచారశాఖ డైరక్టర్‌గా శ్రీ కాళీపతి, అడిషనల్ డైరక్టర్‌గా శ్రీగోపీచంద్

హైద్రాబాద్ సెప్టెం 10

నవంబరు 1వ తేదీన ఏర్పడనున్న ఆంధ్రప్రదేశ్‌లో వివిధ శాఖలకు గత వారంలో యిక్కడ జరిగిన ఆంధ్ర, హైద్రాబాద్ మంత్రుల సమావేశం ఎన్నుకొన్న ఉద్యోగుల పేరు యిప్పుడు తెలియవచ్చినవి.

ఆయా శాఖాధిపతులుగా నిర్ణయించబడినవారు: వైద్యశాఖ: మేజర్ కె-ఎల్-నరసు, ఆరోగ్యశాఖ: డా॥ ఎల్-డి-ఖత్రి, విద్యాశాఖ: డా॥ డి-ఎస్ రెడ్డి, జాయింట్ డి-పి-ఐ డా॥ రామలాల్ వృత్తి విద్యాశాఖ డైరెక్టర్: డా॥వి-కె మూర్తి, స్థానిక సంస్థల ఇన్‌స్పెక్టర్ జనరల్: శ్రీ ఎ-రాఘవరెడ్డి, వాణిజ్య పరిశ్రమల శాఖ: శ్రీ కె-బి విద్యాసాగర్, రిజిస్ట్రేషన్ ఇన్‌స్పెక్టర్ జనరల్ శ్రీ వెంకటస్వామి సహకార సంఘాల రిజిస్ట్రార్ శ్రీ కె- సుబ్రహ్మణ్యం నాయుడు, అసిస్టెంట్ రిజిస్ట్రార్: శ్రీ ఆర్- మధుసూదనరావు, వ్యవసాయశాఖ డైరెక్టర్: శ్రీ బి-జి-నాయుడు, జాయింట్ డైరెక్టర్ శ్రీ కృష్ణారావ్.

మాజీ కమ్యూనికేషన్ ప్రత్యేకోద్యోగి శ్రీ కపిల కాళీపతి సమాచార పౌరసంబంధాలశాఖ డైరక్టర్‌గాను, ప్రస్తుత ఆంధ్ర సమాచారశాఖ డైరెక్టర్ శ్రీ గోపీచంద్ అడిషనల్ డైరక్టర్‌గానూ ఉంటారు.

జైళ్ళ ఇన్‌స్పెక్టర్ జనరల్: శ్రీ నయ్యీద్ మహ్మద్ సలీమ్, ట్రాన్సుపోర్టు కమీషనర్: హబీబ్ అలీఖాన్, లేబర్ కమీషనర్ శ్రీ అనుంచర్ల రామమూర్తి, హిందూ దేవాదాయ బోర్డు: శ్రీ ఆర్- వెంకటరెడ్డి.

శ్రీ ఎల్- వెంకటకృష్ణ అమీర్ చీఫ్ ఇంజనీర్, శ్రీ పోర్డికర్ అడిషనల్ చీఫ్ ఇంజనీర్, శ్రీ సి- శేషావతారం భవనాల చీఫ్ ఇంజనీర్, శ్రీ జఫర్‌అలీ నాగార్జునసాగర్ ప్రాజెక్టు చీఫ్ ఇంజనీర్, శ్రీ జి-ఏ- నరసింహారావు ఆ ప్రాజెక్టు కాలువల చీఫ్ ఇంజనీర్, శ్రీ దురాని రోడ్లు చీఫ్ ఇంజనీర్, శ్రీ సోమయాజులు ఎలక్ట్రిసిటీ చీఫ్ ఇంజనీర్, శ్రీ ఎస్-పి-ఖాదర్ అడిషనల్ ఎలక్ట్రిసిటీ చీఫ్ ఇంజనీర్, చీఫ్ ఇంజనీర్ శ్రీఅబ్దుల్ ఖయ్యూంఖాన్‌కు శాఖ యింకా నిర్ణయించబడలేదు.

ఐ-జి-పి- అడవుల చీఫ్ కన్సర్వేటర్ పదవులకు యింకా ఎవ్వరూ నిర్ణయించబడలేదు- పశువైద్యశాఖ డైరక్టర్‌గా ఒక ఐ-పి-ఎస్- ఉద్యోగి నియమించబడవచ్చు.



శ్రీపంత్ 70 వ జన్మదినోత్సవం

పలువురి శుభాకాంక్ష

న్యూఢిల్లీ, సెప్టెం 10

కేంద్ర హోం మంత్రి పండిత్ గోవింద వల్లభ్ పంత్ నేడు తన 70 వ జన్మ దినోత్సవాన్ని జరుపుకొన్నారు.

ప్రధానమంత్రి, డా॥ రాధాకృష్ణన్, కేంద్ర మంత్రులు, పార్లమెంటు సభ్యులు ప్రభుత్వ ఉన్నతోద్యోగులు ఈ సందర్భంలో ఆయనకు తమ శుభాకాంక్షలు తెలిపారు.

శ్రీ పంత్ ఈ సందర్భంలో హోంశాఖ ఉద్యోగుల్ని ఉద్దేశించి ప్రసంగిస్తూ ఉద్యోగులుగా గాక భారత పౌరులుగా తమను తాము ఎక్కువగా పరిగణించుకోవాలన్నారు. ప్రస్తుతం మంత్రిగా పనిచేస్తున్నా యితర ఉద్యోగులతో తాను సమానమనే భావిస్తానని ఆయనన్నారు.

కొద్దిపెట్టుబడి పరిశ్రమల బోర్డు

17 నుండి 19 వరకు సమావేశం

హైద్రాబాద్, సెప్టెంబర్ 10

అఖిలభారత కొద్ది పెట్టుబడి పరిశ్రమల బోర్డు హైద్రాబాదు నగరంలో ఈ నెల 17, 18, 19 తేదీలలో సమావేశం కాగలదు.

ఈ బోర్డు సమావేశపు మొదటి రోజు రాష్ట్రంలోని కొద్ది పెట్టుబడి పరిశ్రమల ప్రదర్శన ఒకటి ఏర్పాటు చేయబడుచున్నది. దీనికి ముఖ్యమంత్రి రామకృష్ణారావుగారు ప్రారంభోత్సవం చేస్తారు. వాణిజ్య పరిశ్రమల మంత్రి వినాయకరావు బోర్డు సభ్యుల ఆహ్వానిస్తారు. వీరు నగరంలోని వివిధ పారిశ్రామిక సంస్థల దర్శింపగలరు.

వివిధ రాష్ట్ర ప్రభుత్వముల ప్రతినిధులతో పాటు కేంద్ర వాణిజ్య పరిశ్రమల మంత్రి కానుంగో కూడా హైద్రాబాద్‌కు రాగలరు. బోర్డు సమావేశానికి అవసరమైన ఏర్పాట్లు రాష్ట్ర వాణిజ్య పరిశ్రమల డైరెక్టర్ చేస్తున్నారు.

ప్రధానినుండి 25వేల విరాళం

జడ్చెర్ల రైలు ప్రమాద బాధితుల నిమిత్తం

రాయచూర్ జిల్లా వరద పీడితులకు కూడా

హైద్రాబాద్, సెప్టెంబర్ 10

ఇటీవల జడ్చెర్లవద్ద జరిగిన రైలు ప్రమాదంలో నష్టపడినవారి కుటుంబాలకు, రాయచూర్ జిల్లాలోనివరద బాధితులకు సహాయంనిమిత్తం ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూ జాతీయ సహాయనిధినుండి 25వేల రూపాయలను విరాళంగా పంపారు. ఆ చెక్కు రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ వి. రామకృష్ణారావుగారికి పంపబడింది.

ఇందులో 20 వేల రూపాయలు రైలు ప్రమాదంలో మరణించిన 121 మంది కుటుంబాలకు అందజేయాలని మిగిలిన 5 వేలు రాయచూర్ జిల్లాలోని వరద బాధితులకు కుటీరాల నిర్మాణానికి ఖర్చుపెట్ట వలసిందని ప్రధాని స్పష్టపరిచారు.

ఇదిగాక రైలు ప్రమాదంలో మరణించిన ప్రతి రైల్వే ఉద్యోగి కుటుంబానికి రు. 200 తాత్కాలిక సహాయాన్ని సెంట్రల్ రైల్వే జనరల్ మేనేజర్ ప్రకటించి ఉన్నారు. క్లెయిమ్స్ కమిషనర్ ప్రతి కేసును విచారించి లభించవలసిన నష్ట పరిహారాన్ని నిశ్చయిస్తారు.

కాస్మిక్ కిరణాలపై శాస్త్రజ్ఞుల పరిశోధనలు

మాస్కో, సెప్టెం 10

అంతర్జాతీయ భూగోళసంవత్సరం పురస్కరించి సోవియట్ విజ్ఞాన శాస్త్రవేత్తలు చురుకుగా సంసిద్ధులవుతున్నారు. కాస్మిక్ కిరణాలపై పరిశోధనలు జరుపడానికి కొన్నిపరిశోధనాలయాలు నిర్మింపబడుతున్నాయి అత్యంత ఆధునికమైన పరికరాలు ఈ పరిశోధనాలయాలకు చేకూర్చబడుతున్నాయి. ఆనంవత్సరాన కల్లా తయారుకాగల భూపుండలపు కృత్రిమ ఉపగ్రహంనుండికూడా కాస్మిక్ కిరణాలపైపరిశోధనలుజరుగుతాయి. ఉత్తర, దక్షిణ ధ్రువాలలో ఈవిషయంలో జరిగే పరిశోధనలు చాలా ప్రాముఖ్యమును కలిగిఉంటాయి- ఉత్తరధ్రువంలో ఫ్రాన్జ్ జోసఫ్‌లాండ్, తిఖాయాఅగాధం ప్రాంతాలలోను, దక్షిణ ధ్రువంలో సోవియట్ విజ్ఞాన శాస్త్రవేత్తలస్థావరం మిర్నేలోను పరిశోధనాలయాలు స్థాపించబడుతాయి. భూమండల అయస్కాంతక్షేత్రం ప్రభావంలో సూర్యమండలపు కాస్మిక్ కిరణాలపై జరిగే యీపరిశోధనలు ప్రత్యేక ఆసక్తిని కలిగిఉంటాయి- సూర్యమండలంలో కాస్మిక్‌కిరణాల స్వభావ స్వభావాలనుగురించి, అణుశక్తి జనించే విధంగా సమగ్రమైన పరిశోధనలు సాధ్యమవుతాయి

వివిధ పరిశోధనాలయాల్లోనూ, విజ్ఞానశాస్త్ర కేంద్రాలలోనూ సేకరించబడిన సమాచారము నాలుగు ప్రపంచకేంద్రాలలో కేంద్రీకరింపబడుతుంది- మాస్కోలోని భూమండల అయస్కాంత విజ్ఞాన శాస్త్ర పరిశోధనానంతరం ఇలాంటి ఒక కేంద్రం స్థాపింపబడుతుంది.

హెచ్చరిక

నమ స్తజనులకు తెలియపరచడమేమనగా నా తమ్ముడగు డ్యాగల పూర్ణయ్య వల్లు లింగమయ్య నాతో అతని భాగం పంచుకొని ఇంటి నుండి వేరు అయ్యినాడు అతడు చేసేటి వ్యవహారమునకు గాని అప్పులతో గాని నాకు ఎట్టి సంబంధము ఉండదు.

ఇట్లు

డ్యాగల సత్తెయ్య

బన్సీలాల్ బాగ్,

రాణీగంజ్, సికింద్రాబాద్.

దుర్ముఖి సం॥ భాద్రపద శు॥ సప్తమి

సా. 4-51 అనూ

మ. 11-27 సా. వ. 5-25 మొ. 7-10

చింతః నిద్రా

ఆంగ్ల కవి షేక్స్పియర్ కిరీటధారి శిరస్సు చింతలతో నిండివుంటుందన్నాడు. అట్టి పాలకునికి నిద్ర పట్టదు. శరీర శ్రమ చేయక పోవడమే దానికి ముఖ్య కారణం.

—వినోబా.

గోలకొండ పత్రిక

ఫోన్ నెం. 3280

1956 సెప్టెంబర్ 11

మంగళవారము

పాకిస్తాన్ ప్రధాని రాజీనామా

పాకిస్థాన్ ప్రధాని మిస్టర్ మహమ్మదలీ తన ప్రధాని పదవికి రాజీనామా నిచ్చి, అందుకుగల కారణాలను గూర్చి ఒక ప్రకటన గావించియున్నారు. ఈ రాజీనామా యెవరికిని యెట్టి ఆశ్చర్యము కలిగించుటలేదు. ఎందుకనగా రాజకీయ వర్గాలలో ఇట్లు జరుగునని చాల కాలము నుండి భావింపబడి యుండెను. జూన్‌లో లండన్ నగరమున జరిగిన కామన్వెల్తు ప్రధాన మంత్రుల సమావేశము తరువాత తత్క్షణమే యీరాజీనామాయీయబడగలదనికూడ కొన్నివార్తలు ప్రకటింపబడినవి. కొన్ని నెలలనుండి పాకిస్థాన్‌లో ప్రస్తుత మంత్రివర్గ నిష్క్రమణను గూర్చి చర్చలు జరుగుచున్నవి.

పాకిస్థాన్ అవతరణ జరిగి యిప్పటికి తొమ్మిది సంవత్సరాలు గడచిపోయినవి. ఈ తొమ్మిది సంవత్సరాలలో అనేక మంత్రివర్గాలు మారినవి. నవాబ్జాదా లియాఖత్ అలీఖాన్ మరణానంతరము పాకిస్థాన్ రాజకీయాలలో అస్థిరత్వము ప్రబలిపోయినది. మంత్రివర్గాల జీవితము అనుదినము సంశయాస్పదమైనది. ఈ పరిస్థితి దేశము యొక్క అభ్యుదయమునకు తీవ్ర ప్రతిబంధకమైనది. పొరుగు రాజ్యమైన మన దేశమునకు పాకిస్థాన్‌లోని అస్థిరమంత్రివర్గాలు రాజకీయాల ఆందోళన మరియు విచారము కలిగించునవిగా నున్నవని నాలుగురోజులక్రింద భారత ప్రభుత్వ మంత్రి శ్రీ కృష్ణమీనన్‌గారు వివరించియుండిరి. ఈ వివరణ మిక్కిలి సహేతుకమైనది.

పాకిస్థాన్‌లో కేంద్ర రాజకీయాలలో పాటు రాష్ట్ర రాజకీయాలు గూడ మిక్కిలి అస్థిరముగా నున్నవి. మొన్ననే తూర్పు పాకిస్థాన్‌లో ఒక మంత్రివర్గము పడిపోయి మరొక మంత్రివర్గము అధికారములోనికి వచ్చినది. తూర్పు పాకిస్థాన్ రాజకీయాలు కొన్ని సంవత్సరాల నుండి తీవ్రమైన ఒడుదొడుకులను యెదుర్కొనుచున్నవి. ఈ మధ్య అక్కడ ఘోర గ్రామముకూడ యేర్పడి సైనికాధికారులు పరిస్థితిని చేతులలోనికి తీసికొన వలసిన అవసరము యేర్పడినది. ఈ గ్రామ పరిస్థితిలోనే మంత్రివర్గాల పతనము మరియు మార్పులు జరుగుచున్నవి. పడమటి పాకిస్థాన్‌లో గూడ రాజకీయ పరిస్థితులు సుస్థిరముగా లేవు. డాక్టర్ ఖాన్ సాహెబ్ వంటి వ్యక్తి కూడ అక్కడి రాజకీయాలను అదుపులోనికి తెచ్చుటలో కృతకృత్యుడు కాలేకపోవుచున్నాడు.

ప్రస్తుతము పాకిస్థాన్‌లో ముస్లింలీగు పక్షము యొక్క పలుకుబడి పూర్తిగా పడిపోయినదని చెప్పవచ్చును. ముస్లింలీగులో కుట్రలు దినదినము అతిశయించుచున్నవి. వీని ఫలితమే తన మంత్రివర్గ పతనమని మిస్టర్ మహమ్మదలీ తన ప్రకటనలో సూచించి యున్నారు. ముస్లింలీగులోని ఒక వర్గము వారు స్వార్థ రాజకీయాలకు మరియు వ్యక్తులకు ప్రజాస్వామ్యమును ఎరగావించిన దేశం యొక్క అభివృద్ధి దుస్సాధమని శ్రీమహమ్మదలీ వివరించియున్నారు. అంతఃకలహాలు, అధికార దాహము, కుట్రలు, యీనాటి పాకిస్థాన్ రాజకీయాల ప్రత్యేకతలై యున్నవి. ఈ లక్షణాలు విదేశాల రాజకీయ చదరంగాలకు మిక్కిలి అనుకూలమైన వనుట నుస్పష్టము.

గడచిన కొన్ని సంవత్సరాలలో పాకిస్థాన్ స్వదేశము యొక్క అభివృద్ధికై చేసిన కృషి చెప్పదగినది యేమియు నులేదు. ముస్లింలీగు యొక్క పతనములో, పాకిస్థాన్‌లో ఒక సుశిక్షితమైన అఖిల పాకిస్థాన్ రాజకీయ పక్షము లేదనియే చెప్పవలసియున్నది. డాక్టర్ ఖాన్ సాహెబ్ రిపబ్లిక్ పక్షము పశ్చిమ పాకిస్థాన్ పరికే పరిమితమైయున్నది. తూర్పు పాకిస్థాన్‌లో సుహ్రావర్దీ మరియు ఫజ్లుల్ హక్ గారల రాజకీయ పక్షాలు కలవు. ఇవికూడ అఖిల పాకిస్థాన్ స్థాయిలో సుస్థిరముగా రాజకీయాలను మరియు మంత్రి వర్గాలను నిర్వహించు శక్తి కలిగినవిగాలేవు. నాలుగు రోజుల క్రింద న్యాయస్థానము యెదుట ఖాన్ అబ్దుల్ గఫార్ ఖాన్ గావించిన ప్రకటనకూడ పాకిస్థాన్ రాజకీయాల పరిస్థితిని వివరించుచున్నది.

ఈనాడు పాకిస్థాన్ అభ్యుదయము కొరకు ఆదేశమున కేంద్రమునందును, రాష్ట్రములందును సుస్థిర మంత్రి వర్గాలు యేర్పడి. అవి స్వార్థమును మరియు ముఠా తత్వాలను విడనాడి దేశము యొక్క ఆర్థిక సామాజిక అభివృద్ధికై కృషి చేయవలసి యున్నవి. ఇందుకు తగినసనాయకత్వము యీనాడు పాకిస్థాన్‌కు అత్యవసరమై యున్నది. సరియైన నాయకత్వము లేకపోవుటయే పాకిస్థాన్‌లోని క్లిష్ట పరిస్థితులకు మూలకారణమై యున్నది.

సూయజ్ సమస్యపై మెంజీస్ కమిటీ కృషి వైఫల్యం

కాలువ అంతర్జాతీయీకరణకు ఈజిప్టు అంగీకరింపబోదని వివరణ

లండన్, సెప్టెంబర్ 10

సూయజ్ సమస్యపై మెంజీస్ కమిటీ కల్నల్ నాసర్‌తో జరిపిన సంప్రదింపులు విఫలమైనాయి.

ఈజిప్టు విచక్షణా రహితంగా సూయజ్ కాలువను వాడుకొనే అవకాశాన్ని అన్ని రాజ్యాలకు కల్పించగలదని కాలువ కంపెనీ జాతీయీకరణ హక్కు ఈజిప్టుకు కలదని ఈజిప్టు అధ్యక్షుడు నాసర్ స్పష్టీకరించాడు.

అయిదు రాజ్యాల సూయజ్ కమిటీ మరియు ఈ జిప్షియన్ అధ్యక్షుడు నాసర్ మధ్య జరిగిన సంప్రదింపులు పూర్తిగా విఫలమైనవని గత రాత్రి ప్రచురింపబడిన సూలును అధికార పత్రికలలో తెల్లడిచేయబడినది. ఆస్ట్రేలియా ప్రధాని మెంజీస్ అందజేసిన 18 రాజ్యాల ప్రతిపాదనలను నాసర్ తిరస్కరించాడు. వీటికి మారుగా ఏవీ క్రొత్త ప్రతిపాదనలు చేయలేదు.

గత రాత్రి ప్రచురింపబడిన నాలుగుపత్రికలలో కమిటీ నాసర్‌కు 3 వ తేదీన అందచేసిన మెమొరాండం కూడా కలదు. ఇవి కాక 18 రాజ్యాల ప్లాను, కమిటీ నాయకుడు మెంజీస్ మరియు నాసర్ మధ్య నడచిన ఉత్తర ప్రత్యుత్తరాలు కలవు.

సూయజ్ కాలువపై ఈ జిప్టు సార్వభౌమాధికారాల నదాసరిస్తూ ఉండటమే లండన్ సభకు హాజరయిన మెజారిటీ రాజ్యాల ప్రతిపాదనల ప్రధాన స్ఫూర్తియని కాలువ నిర్వహణ అభివృద్ధికి నిర్దిష్టమైన విధానాన్ని ఒకటి రూపొందించాలని ఈ పద్దెనిమిది రాజ్యాలు కోరుతున్నాయని ఇవి కాలువను ఉపయోగించుకొనే రాజ్యాల ప్రయోజనాలనూడా గుర్తించదలుస్తున్నవని ఈజిప్టు అధ్యక్షుడు నాసర్‌కు అందచేయబడిన మెమొరాండంలో సూచింపబడినది.

సెప్టెంబర్ 9 వ తేదీన మెంజీస్ కల్నల్ నాసర్‌కు వ్రాసిన లేఖలో ఇంతవరకు జరుపబడిన సంప్రదింపులు ఉభయ పక్షాల మధ్య గాఢమైన భేదాలు కలవని నిరూపించినవని దృక్పథంలోను సైద్ధాంతికంగాను కల ఈ భేదాలు తిరిగి చర్చలవల్లనూడా సమన్వయం కాగలవని తలపడానికి గూడా వీలులేదన్న అభిప్రాయాన్ని వ్యక్తంచేశాడు.

మెంజీస్‌కు కల్నల్ నాసర్ ఇచ్చిన సమాధానంలో కాలువ నిర్వహణకై అంతర్జాతీయ అధికారాన్ని స్థాపించదలచడం ఈజిప్టు చేతులలో నుండి కాలువను లాగుకొనుటకై చేయబడిన పన్నుగడయేనని ఇంతకన్నా రెచ్చగొట్టకల చర్య ఇంకొకటి ఉండబోదని పేర్కొన్నారు.

నాసర్ తమ ప్రభుత్వ పక్షాన కాలువ ద్వారా అన్ని రాజ్యాలకు నౌకాయాన స్వేచ్ఛ ఉండగలదన్న హామీఇచ్చాడు. ఏ రాజ్యంపట్ల ఎట్టి విచక్షణ చూపబడదని కాలువ అభివృద్ధికి సాంకేతికంగా సంపొందించుటకు అవసరమైన డబ్బులు చార్జీలు కాలువను ఉపయోగించుకొనే రాజ్యాల నౌకలపై చేయబడగలవని వివరించారు- కాలువను రాజకీయాలతో నిమిత్తం లేకుండా చూడాలని దీనిని భేదాలకు కారణంగా భావించక సహకార స్ఫూర్తిపదికగా తలవాలని కోరారు-

సమష్టి ప్రకటన

మెంజీస్ కమిటి మరియు ఈజిప్టు అధ్యక్షుడు కల్నల్ నాసర్ మధ్యన గడచిన విడుదలలనుండి గడచిన సంప్రదింపులు పూర్తిఅయినవని సమష్టిగా విడుదల చేయబడిన ప్రకటన తెలుపుతున్నది.

మెంజీస్ కమిటి లండన్ సమావేశంలో మెజారిటీ రాజ్యాలు అంగీకరించిన ప్రతిపాదనలు వివరించి చెప్పబడినవని వీనిపై ఈ జిప్టు ప్రభుత్వం తెలిపిన అభిప్రాయాలు గమనింపబడినవని ఇందు సూచింపబడినది. నేడు ఈ కమిటీ లండన్‌కు బయలుదేరి సంప్రదింపుల వివరాలు లండన్‌కు అందచేయగలదు. మెంజీస్ లండన్ సమావేశ అధ్యక్షులు సిల్వెన్ లాయిడ్‌కు కలుపగలదు.

ఈజిప్టు అధ్యక్షుడు కల్నల్ నాసర్ మెంజీస్‌కు వ్రాసిన లేఖలో సూయజ్ కాలువ కంపెనీని జాతీయం చేసినట్లుగా ఈజిప్టుకు కలదని దీనిని ఎవరూ ప్రశ్నింపలేరని వాదించారు. ఈ కంపెనీ జాతీయం చేయబడినప్పటినుండే దాదాపు 50 శాతాలు కావస్తున్నది. ఫ్రాన్సు బ్రిటన్‌లు కాలువ నిర్వహణకు పెక్కు అవరోధాలు కల్పించినా ఈజిప్టు వాటిని అధిగమించి సమర్థవంతంగానే కాలువను నిర్వహిస్తున్నదని, ఫ్రాన్సు బ్రిటన్‌లే పరిస్థితులు క్లిష్టం చేయదలుస్తున్నాయని నాసర్ తన లేఖలో పేర్కొన్నారు. దాని వివరాలు ఇవి:-

(1) బలప్రయోగం చేయగలమని ఈ రెండురాజ్యాలు నిరంతరం ప్రకటనలచేస్తున్నవి. (2) సైన్యాన్ని గూడా ఈ జిప్టుకు దగ్గరగా సమీకరిస్తున్నవి (3) పైలెట్లు మరియు కంపెనీ ఉద్యోగులు పనిచేయకుండా పెక్కు అడ్డంకులు కల్పింపబడినవి. (4) ఈజిప్టుకు వ్యతిరేకంగా బ్రిటన్ ఆర్థిక ఆంక్షలు ప్రవేశపెట్టినది.

సంయుక్త రాజ్యసమితి నిబంధనావళి సూత్రాలకు అనుగుణంగా సూయజ్ సమస్యను శాంతియుతంగా పరిష్కరించుటకు ఈజిప్టు ఆయత్తతను కనబరుస్తూ తన సార్వభౌమాధికారానికి భంగం కలుగరాదని వివరించినది.

మెంజీస్ ప్రకటన

ఆస్ట్రేలియా ప్రధాని మెంజీస్ గతరాత్రి పత్రికా ప్రతినిధులతో మాట్లాడుతూ సూయజ్ సమస్య చాలా క్లిష్టంగాఉన్నదని ఇకముందుగూడా క్లిష్టంగాఉండగలదని అన్నారు.

ఈతని పత్రికా సమావేశానికి మూడువందలకు పైగా పత్రికా ప్రతినిధులు హాజరయినారు. మూడుమిటి కృషి ఫలించడానికై కల్నల్ నాసర్‌తో మేము జరిపిన సంప్రదింపుల వివరాలన్నీ రహస్యంగానేయుంచదలచామని ఇంతకన్నా అధికంగా చెప్పవలసిన దేమీలేదని మెంజీస్ తెలిపారు. పత్రికా ప్రతినిధులు క్రుచ్చిక్రుచ్చి అడుగగా తాము విడుదల చేసిన పత్రికలే సంప్రదింపుల సరళిని వెల్లడిచేయగలవని అన్నారు. సంప్రదింపులు సరియైన వాతావరణంలోనే జరిగాయని చెప్పారు.

రాజకీయ ఖైదీల విడుదల

తూర్పు పాకిస్థాన్ రాజకీయ స్థితి

ఢాకా, సెప్టెంబర్ 9

ఢాకా సెంట్రల్ జైలు నుండి విడుదల చేయబడిన 59 మంది రాజకీయ ఖైదీల అభినందించుటకు వేలమంది ప్రజలు నిన్న సాయంత్ర జైలుప్రాంగణంలో గుమిగూడారు. విడుదల చేయబడిన వారిలో ఇద్దరు రాష్ట్ర శాసనసభ సభ్యులు ఒక కేంద్ర శాసనసభ సభ్యుడు కలరు. తూర్పుపాకిస్థాన్ ముఖ్యమంత్రి, అతావుర్ రహమాన్‌ఖాన్ ఉత్తర్వుపై వీరంతా విడుదల చేయబడినారు- ప్రజారక్షణ ఆర్డినెన్సు క్రింద వీరు డిటెయిన్ చేయబడి ఉండిరి.

వచ్చేబడ్జెటు సమావేశంలో ఈ ఆర్డినెన్సుకు మారుగా బిల్లుప్రవేశపెట్టబడగలదని పత్రికాప్రతినిధులకు ముఖ్యమంత్రి అతావుర్ రహమాన్ తెలిపారు.

శాసనసభా భవనవిస్తరణ

హైద్రాబాద్, సెప్టెం 10

హైద్రాబాద్ శాసనసభా భవనాన్ని విస్తృతపరుస్తూ నిర్మాణంచేపట్టబడింది: ఆంధ్ర ప్రదేశ్ శాసనసభ్యులందరకు అనుగుణంగా యీభవనాన్ని విస్తృత పరిచేందుకు రు 3 లక్షలను ప్రభుత్వం మంజూరు చేసింది.

ఆచార్యవినోబాజీ జయంతి

కార్యకర్తలకొక విజ్ఞప్తి

నేడు 11వ సెప్టెంబరు భూదానోద్యమ నిర్వాహకులగు ఆచార్యవినోబాజీ జన్మదినము- ఈ భూజయంతి సందర్భములో దేశములోని అన్ని స్థలాలలో భూదానయజ్ఞాన్ని ఫలీకృతముచేయడానికి సభలు, సమావేశాలు, పదయాత్రలు జరుపబడుచున్నవి- ఈప్రాంతములో కూడ కార్యకర్తలు కొద్దినంఖ్యలో ఉన్నను- తమశక్తికొలది పాటుపడుచున్నారు- ఏఉద్యమాన్నిగాని సజీవంగా నడుపుశక్తి కార్యకర్తలలోనే ఉంటుంది- భూమిఇచ్చేవారు,పుచ్చుకునేవారు సిద్ధంగాఉన్నట్టు అనేక సమయాలలో అనుభవంవల్ల తెల్యవచ్చినా, పని చురుకుగ జరగకపోవడానికి కార్యకర్తల లోపమేకారణమని తేటపడుచున్నది- భూక్రాంతి కాలము 1957 దగ్గరకువచ్చుచున్నది— భూదానయజ్ఞమువల్ల భూమిలేనివారి ఆపేక్షలు, ఆకాంక్షలు చాలవరకుపెరిగి ముందుకు వెళ్ళినవి. రాజ్యాధికారమువల్ల జరుగుచున్న కార్యములు జనశక్తిద్వారా రాగల విప్లవమునకు రూపు, రేఖలు దిద్దగలదిగాలేవు- కాబట్టి లక్ష్యసిద్ధికి అనువగు శాంతియుత కార్యక్రమాన్ని ప్రజానీకముకు అందించకపోతే పరిస్థితి క్లిష్టంకావచ్చు- ఇందువల్ల రాజకీయపార్టీల అత్యధిక సహకారం కావలెనని భూదానయజ్ఞము కాంక్షించుచున్నది- యీఉద్యమం అధికార వ్యామోహములో కూడినది కాదు. అందుచేత పేదవారికిమేలు చేకూర్చు యీకార్యక్రమందు పార్టీ భేదములనుమాని అందరు చేరవచ్చు- ఎట్టిఆటంకము ఉండబోదు. కాని యీ కార్యక్రమములో పాల్గొనే ప్రతి కార్యకర్త, తనకుగలభూమి, సంపత్తిలో ఉచితమగు భాగమివ్వవలసిఉండును- అప్పుడే ఈ కార్యక్రమానికి, కార్యకర్తలకు తగిన పుష్టి, శక్తి రాగలుగుతుంది—

గాంధీజీ శిక్షణలో తయారైన కార్యకర్తలు ఈ కార్యభారాన్ని స్వీకరిస్తే చాలాబాగున, పొచ్చువని చేయగలుగుతారని వినోబాజీ ఆశిస్తున్నారు- విఖ్యాతవేత్త "లూయీ ఫిషరు" పేనక గాంధీజీనికలసి వారము రోజులున్నప్పుడు "దేశస్వాతంత్ర్యముతర్వాత భూదానమన్న యెట్లు సరిపడ్కార మవుతుందనగా, గ్రామం భూమి, గ్రామస్థులు పంచుకుంటారని తెల్యజేసిరి. అది యెట్లవుతుందని అడుగగ మూమిడిపండు పండితొడిమెవదలి క్రిందపడుట యెట్లో అదేవిధముగ ఈకార్యము జరుగునని చెప్పిరి- భూదానయజ్ఞము ఇట్టివాతావరణాన్ని సృష్టించుటకు కోరుచున్నది- కాబట్టి ఆచార్య వినోబాజీ జన్మదిన సందర్భమున రాజకీయ కార్యకర్తలు, గాంధీసేవకులు ఈ విషయములన్నిటిని మననం చేసుకుంటూ, భూదానయజ్ఞ సాఫల్యానికి హృదయపూర్వకంగా కృషిచేస్తారని ఆశించుచున్నాను-

శ్రీ ఉమ్మెత్తల కేశవరావు

అహమదాబాద్‌లో హర్తాళ్ళు

అహమదాబాద్, సెప్టెం 9

మహారాష్ట్ర విద్యార్థిసమితి ఇచ్చినపిలుపుపై అహమదాబాద్ నగరంలో నిన్న పూర్తిహర్తాళ్ళు జరిగినది- నిన్నటిదినంనుండి మహారాష్ట్ర ఉద్యమం ప్రారంభింపబడి రెండవరోజు.

నగరంలో అన్నిదుకాణాలుమూసివేయబడినవి. ఈనాడు వినాయక చవితిఅవడంమూలాన బ్యాంకులు ప్రభుత్వకార్యాలయాలుగూడమూయబడినవి- టేక్సుటైల్ మిల్లులన్నీ పనిచేసినవి. గణేశ్ చవితి అవడంవల్లపద కొండుమిల్లులుమాత్రం మూసుబడినవి-

మెంజీస్ లండన్ ప్రయాణం

రోమ్, సెప్టెంబర్ 10

రోమ్‌లోకువచ్చి నాసర్‌తో సమాలోచనలు నిన్నటితో ముగించుకొన్న సూయజ్ కమిటీ అధ్యక్షుడు రాబర్ట మెంజీస్ యీరోజు జి.ఎం.టి. 7 గంటలకు విమానంలో లండన్ వెళ్లాడు.

కుష్ఠు వ్యాధి పీడితులు

ప్రపంచం మొత్తంలో 12 మిలియన్‌ల మంది

జెనీవా, సెప్టెంబర్ 10

ప్రపంచమంతటా కనీసం 10 నుండి 12 మిలియన్‌ల కుష్ఠు వ్యాధి గ్రస్తులు న్నారని ప్రపంచ ఆరోగ్య సంస్థ తెల్పుతున్నది. సల్ఫోన్ నుండి తయారుచేసిన మందుల ద్వారా కుష్ఠు రోగమును రెండు మూడేండ్లలో కుదుర్చవచ్చునని ఈ చికిత్సా విధానము ద్వారా రోగులకు వెంటనే లాభము కలుగగలదని ఈ సంస్థ నివేదిక తెలుపుచున్నది.

కొరడా దెబ్బల రద్దు బిల్లుకు రాష్ట్రపతి ఆమోదం

న్యూఢిల్లీ, సెప్టెం 10

హైద్రాబాద్ కొరడా దెబ్బల రద్దు బిల్లును రాష్ట్రపతి ఆమోదించారు. దీని ద్వారా ఖైదీలకు కొరడా దెబ్బలు శిక్షగా విధింపబడదు.

1955 లో పార్లమెంటులో యిటువంటి శాసనం చేయబడింది.

వండగలకు రిటర్న్ టికెట్లు

రైల్వే అధికారుల నిర్ణయం

న్యూఢిల్లీ, సెప్టెం 10

ఈ యేడాది దసరా, దీపావళి, క్రిస్టమస్ సెలవుల సందర్భంగా ఫస్టు, సెకండ్, థర్డ్‌క్లాసులకు ఒకటిన్నుంచ్చావు సింగిల్ ఫేర్నీ రేట్లపై కన్సెషనల్ రిటర్న్ టికెట్లను అమ్ముడానికి రైల్వే అధికారులు నిశ్చయించారు.

ఈ టికెట్లు అమ్మబడిన తేదీ, ముగిసే తేదీలతోసహా 14 రోజులకు పనికివస్తాయి.

దసరా సెలవులకై టికెట్లు అక్టోబరు 1 నుండి 14 వరకు, దీపావళి సెలవులకై అక్టోబరు 30 నుండి నవంబరు 4 వరకు, క్రిస్టమస్ సెలవుల కోసం డిసెంబరు 15 నుండి జనవరి వరకు ఈ రిటర్న్ టికెట్లు అమ్మబడుతాయి.

150 మైళ్ళ దూరం ఉన్న స్టేషన్ల మధ్యనే యీ టికెట్లు అమ్ముతారు. అంతకు తక్కువదూరం ఉన్న స్టేషన్లమధ్య అయితే రానుపోను ఖర్చులు 150 మైళ్ళ టికెట్టుకన్న అధికంగాఉంటే 150 మైళ్ళకు మాత్రమే లెక్కగట్టి రిటర్న్ టికెట్లు ఇవ్వబడుతాయి.

లేఖావళి

పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్ కోర్సు

ఆర్యా!

ఇదివరలో తమ వార్తాపత్రికయందు పబ్లిక్ అడ్మినిస్ట్రేషను కోర్సు గురించి నేను పఠించియుంటిని. ఈ విషయములో నాకు కొన్ని సంగతులు యీమధ్య తెలసినవి- వీటిని ప్రజానీకమునకు తెలియజేసినచో బాగుండునని నాకు తోచుటచే ఈ లేఖను వ్రాయుచున్నాను—

ఒకానొక ఉపాధ్యాయునికి సాయంకాలశాలలో ఉన్నతపదవి నివ్వ ఉస్మానియా విశ్వవిద్యాలయ మువారు నిశ్చయించిరట- ఈ కారణముచే ఒక తాత్కాలిక పదవినిచ్చి అటుమీదట మరియొకపదవినివ్వవలం చిరట- అందుమూలముగా పబ్లిక్ అడ్మినిస్ట్రేషను పదవిని మొదట సృష్టించి, యీ ఉపాధ్యాయుని ప్రొఫెసరునుజేసిరట తరువాత రాజకీయశాస్త్ర ముఖ్య ప్రొఫెసరును నికింద్రాబాదు సాయంకాలశాలకు మార్చి యొకఖాళీని విర్పాటుచేసిరట ఇప్పుడు ఉపాధ్యాయుడు రాజకీయశాస్త్రమునకు ముఖ్యప్రొఫెసరు అనుచున్నాడట. తతనికిమరియమియ రిపెర్చి డిగ్రీలుకాని, పి-హెచ్-డి కాని అవుసరములేవట.

పైకారణములచేత విద్యార్థినం ఘముకొరకు యీకోర్సు విర్పాటు చేసినట్లు కనబడుటలేదు. యిదే నామనవి.

ఇట్లు

ఒకవిద్యార్థి

పోస్టుఇబ్బందులు

ఆర్యా!

కరీంనగర్ తాలూకా కిషన్‌దాస్ పేటలోఉన్న పోస్టు బ్రాంచి- ఆఫీసుకు ఇదివరలో దానికి తహశీల్- (వయా) కామారెడ్డి వున్నప్పుడు మాకు హైద్రాబాద్‌నుంచి వెలువడే దినపత్రికలు (మచ్చుకు) ఒకటవ తేదికి హైద్రాబాద్‌నుంచి వెలువడితే మాకు రెండోతేదికి అందేది- కాని ప్రస్తుతం ప్రభుత్వము వారు కరీంనగర్ తాలూకాకు తహశీల్ (వయా) మార్చిడంతో పై చూపిన రీతి దినపత్రికలు ప్రచురణమవుతున్నప్పటికీ దినపత్రికలు రెండవరోజుకొరకుకాచుకొని చేరుచున్నవి. కాబట్టి ప్రభుత్వమువారు తయారుచేసి కరీంనగర్‌నుండి ఉదయం కామారెడ్డికి బస్సు నం॥ 10-20. లేక 11-20-లకు వెళ్ళేటట్లుకు ప్రస్తుతం వచ్చేటట్లును మార్పుచేసి సాయంకాలంబస్సు 8-30- బస్సుకు పంపినచో పై కామారెడ్డినుంచి వచ్చే విధంగాఅందగలదు- ఇట్లు

కిషన్‌దాస్‌పేట్ పో॥ ఎస్-బి-రెడ్డి

తా॥ శిరిశిల్ల

హోలీసిక్కా వింతచరిత్ర

అక్టోబర్ 1, నుండి హోలీ సిక్కాకు విలువ ఉండదు

హైద్రాబాదు, సెప్టెంబర్ 10

ప్రతిదినం అనంఖ్యాక జనం హోలీ సిక్కాలను స్టేట్ బ్యాంకులో ఇచ్చి డబ్బులు పుచ్చుకుంటున్నారు హోలీ సిక్కాకు అక్టోబర్ మొదటి తేదీ నుండి విలువ ఉండదన్న వివరం తాళలకు విదితమే! 146 సంవత్సరాలనిరాఘాటంగా హైద్రాబాదు రాష్ట్రంలో చలామణియైన హోలీ సిక్కా అక్టోబర్ 1, తేదీనుండి ఆకాల గోకాలం చేతులలో నాట్యం చేయదు. 1953 ఏప్రిల్ 1 తేదీన సూమారు 42,13 కోట్లకు పరకు రాష్ట్రంలో ఉండింది. అందులోనుంచి సుమారు 27 కోట్లు ఒక సంవత్సరం తదుపరి ప్రభుత్వ ఖజానాలో చేరింది.

అసలు హోలీ సిక్కా ఎల్లా ప్రజల చేతులకు వచ్చిందన్న విషయాన్ని పరిశీలిస్తే మన కొక వింతచరిత్ర స్ఫురిస్తుంది. 1610 వ సంవత్సరంలో సిక్కా అమ్మకం విరివిగా సాగుతుండేది. అనాటి నిజాంనుండి ప్రతి జమీందారు, మండలాధీశ్వరుడు, జాగీర్దారు తన పేర కొంత సిక్కా ఖరీదుచేసి వాటిపై తన లాంఛనముద్రవేసి కొట్టించి తన పెలాదాగల ప్రాంతంలో చలాయిస్తూ ఉండేవారు. ఆ కాలంలో దాదాపు 14 వివిధ ముద్రలు గల మండలాధీశ్వరుల సిక్కాలు హైద్రాబాదు రాష్ట్రంలో అమలులో ఉండేవి. అధికార సత్తాలుగల ప్రతి జమీందారు లేదా జాగీర్దారు తన ఏలుబడియందున్న ప్రాంతంలో తన రాజ లాంఛనాలు గల సిక్కా-నేవలాయిలో ఉంచేటందుకు విశ్వ ప్రయత్నం చేశారు. అలాంటి పరిస్థితివల్ల ప్రజానీకానికి వ్యాపార పరంగా చిక్కులు కలిగినవి. ఒక ప్రాంతంనుండి వరుకులు మరొక ప్రాంతం సునాయానంగా జరగకపోయినవి. 1853-83 సంవత్సరాలలో సర్ సాలార్ జంగ్ హోలీ సిక్కాను స్థిరపరచడానికి చాల ప్రయత్నించాడు. అనాడు హోలీ సిక్కాలు ప్రతి జిల్లా ఖజానాలలో తయారింపబడేవి. సిక్కాలుగూడా నానారకంగా తయారయ్యేవి. తత్కారణంగా కొందరు ప్రభువులు సిక్కాలు తయారించుటకు పూనుకొన్నారు. సర్ సాలార్ జంగ్ హయాంలోనే ఎనిమిది, రకాల నాలుగణాల కొండి సిక్కాలు తయారించబడ్డాయి. నిన్న మొన్నటివరకు, అనగా నోట్లు రాకపరకు ప్రజలు సిక్కాలనే సంచులలో దాచుకొని వాణిజ్యాలు సాగించారు. పెద్ద పెద్ద వేతనాలను పుచ్చుకొనే అధికారులు తమ వేతనాలను ఇంటికి మోసుకు పోవుటకు నౌకర్లను నియోగించేవారు. సర్ అక్బర్ హైదరీ హయాంలో అనగా 1912 లో రూపాయి నోట్లు ముద్రించబడ్డాయి. అంతకుపూర్వం విను,పదిరూపాయల నోట్లు అమలులో ఉన్నవి. అవి లండన్‌లోనే ముద్రించబడి ఇక్కడికి వచ్చేవి. ఒకసారి అలా వచ్చే సమయంలో నోట్లు తెస్తున్న నౌక సముద్ర గర్భంలో నిద్రించడంగూడ సంభవించింది.

శాంత్యన్వేషణ పట్ల ఔచిత్యం

తగదని ఐసెన్‌హోవర్ హెచ్చరిక

జాలుస్కా, సెప్టెంబర్10

"కడుపులో చల్లకదలకుండా ఉండగా వుంటే శాంతి యేర్పడినట్లేనని భ్రమపడవద్దు- లేదా,వాస్తవమయిన సంఘర్షణలు, భయాలు వొత్తిడులకు నిర్జీవమైన పరిష్కారం కనిపిస్తే అది శాంతి యేర్పడినట్లేనని భ్రమపడవద్దు" అని ప్రెసిడెంటు ఐసెన్‌హోవర్ హెచ్చరించారు-

ప్రపంచ మెథాడిస్టు సమావేశానికి విశ్వప్రత్యేక సందేశాన్నిపంపుతూ ప్రెసిడెంటు ఐసెన్‌హోవర్ దాని లో యిలా తెల్పారు. "శాంతిఅంటే అత్యంత ఉత్సాహ పూరితమై, ఫలదాయకమయినదై ఉండాలి- ఒక్కొక్కప్పుడు దానికోసం త్యాగాలుచేస్తూ జీవించవలసి వచ్చినా సరే అది అవిభక్తమయినదై ఉండాలి.

ఇక్కడ చేరిన సుమారు 2700 మంది ప్రతినిధులు వారాంతంలో ఆయన సందేశాన్ని విన్నారు.

శ్రీ ఐసెన్‌హోవర్ ఇంకా ఈ విధంగా తెల్పారు. "నిజంగా, హింసాత్మారిత యుద్ధప్రమాదం సాగుతూండడం వలన వాస్తవ శాంతి యేర్పడడం గురించి మానవుల భయాలు ఆశలు తెలిసిన యావన్మందికీ మిక్కిలి ఆందోళన కలుగుతున్నది-

"ప్రపంచ ప్రజలు శాంతి కలిగి జీవించాలంటే, అందుకోసం త్యాగం చేయడం అవసరం. కాని, మనం అది కావాలని ఎంతగా జోక్యపక్కాణిస్తున్నామో అంతగా శాంతి యేర్పడాలంటే, దానికి మూల్యం చెల్లించడానికి ఇష్టపడుతున్నామన్న మాట-

మెథాడిజం స్థాపకుడైన జాన్ వెస్లీ తను నమ్మిన సిద్ధాంతం కోసం అవసరమయితే తెల్లబట్టలు తిన్నాడు, [illegible] అని ప్రెసిడెంటు ఐసెన్‌హోవర్ ఉటంకించారు.

శ్రీ ఐసెన్‌హోవర్ ఇంకా పేర్కొన్నదిది "మనంకూడా శాంతి కోసమై కష్టాలను, విపత్తులను ఎదుర్కోడానికి ఇష్టపడితీరాలి.

డాక్యుమెంటరీ చిత్రాల సంకలనం

మాస్కో, సెప్టెంబర్10

డాక్యుమెంటరీ చిత్రాల కేంద్ర స్టూడియోవారు "మాస్కో-మాస్కోవాసులు" అను ఒక పెద్ద డాక్యుమెంటరీచిత్రాన్ని తీస్తున్నారు. ఈనదీప చిత్రం విభిన్న రూపాలలో పొంగులారే సోవియట్ రాజధాని జీవితాన్ని చిత్రిస్తుంది- ప్రేక్షకుడు యీ చిత్రంలో మాస్కోలోని పెద్ద పెద్ద యంత్రాగారాలు, ఫ్యాక్టరీలను, పాఠశాలలు, ఉన్నత విద్యాసంస్థలను మ్యూజియంలను, నాటకశాలలను చర్చిస్తాడు. అందమైన మాస్కో వీధులు, చారిత్రాలనుండా వర్యటిస్తాడు. చరిత్రలోని వివిధదశలలో సాంఘిక, రాజకీయ, సాంస్కృతిక సంఘటనల సందర్భాలలో తీసుకుని, డాక్యుమెంటరీ చిత్రాల కేంద్రస్టూడియోలో భద్రపర్చబడిఉన్న డాక్యుమెంటరీ చిత్రాలనుండి యీఘట్టాలు తీసుకోనబడ్డాయి. విప్లవానికిపూర్వపు కాలానికీ, అక్టోబరు విప్లవ దశకూ, అంతర్యుద్ధ కాలానికీ, సోవియట్ పరిపాలనమొక్క ప్రథమ సంవత్సరాలకూ సంబంధించిన దృశ్యాల అనేక మిలియన్ల మీటర్లఫిలిమ్‌దీనిలో చేర్చబడింది. 3.5 మిలియన్లమీటర్లకు పైగా ఫీలిమ్ దేశాభిమాన పూరిత యుద్ధానికివినియోగింపబడింది. అనేక దృశ్యాలు ప్రముఖరాజకీయ, ప్రజా నాయకులకు, కళాఖండాలు, విజ్ఞాన శాస్త్రం, సాహిత్యం, కొత్త పరిశోధనలు, పరిశ్రమలు, వ్యవసాయానికి సంబంధించిన విషయాలను తెలియచేస్తాయి.

చిత్రంలోని ఒక ప్రత్యేక విభాగంలో వి.వి. లెనిన్‌కు సంబంధించిన దృశ్యాలు ఉన్నాయి. గోర్కీ, వి. టాల్‌స్టాయ్, పవ్‌లోవ్, మిచురిన్, మయకోవ్‌స్కీలు కూడా చిత్రంలో కనుపిస్తారు.

"కాని, మనం అత్యంత ఉదాత్తమయిన లక్ష్యసిద్ధికోసం కృషిచేస్తున్నాము- నిర్విరామ సహనంతో మనమంతా కలిసి సర్వమానవ న్యాయాన్ని, సర్వమానవ స్వత్వ, గౌరవాలను పొందితీరగల శాంతికోసం నైతికధర్మంయొక్క అమర సూత్రాలపై నిర్మింప బడిన శాంతి కోసం- కృషిచేశామంటే విజయం పొందగలం"

అందరి అనుభవమువల్ల దృఢపడినది

ఏమన "బిందా తిలస్మాత్" కోళ్ళ రోగములపై కూడ అమోఘమైన పని చేయుగలదు. ఈక్రింద వ్రాయబడిన ఒకరి ఉత్తరముద్వారా కోళ్ళ రోగములు 'బిందా తిలస్మాత్' వాడకం వలన ఎద్విధముగా కోళ్ళను మృత్యుముఖమునుండి రక్షింపబడెను మీకు తెలియగలదు.

శ్రీమాన్ గారికి, నమస్తే!

మీ ఔషధము మనుష్యుల రోగములపై అమోఘముగా పని చేయగలదనుట నిర్వివాదాంశము. ఈ విషయమై మీరు తగు ప్రచారముకూడ చేయుచున్నారు. కాని నా అనుభవమువల్ల ఈ ఔషధము ఇతర జీవులపై కూడ పని చేయగలదని తేలినది. నావద్ద 20 కోళ్ళవరకు కలవు, ఇవన్ని రోగగ్రస్తములైనందున పశువైద్యులకు చూపించగా తగు చికిత్స చేసినను ఏలాటి లాభము అగపడలేదు. మనుష్యులకు కలరా సోకునట్లు కోళ్ళకు కూడ సోకగలదు. ఈ రోగము నుండి 100 కోళ్ళ సంఖ్యలో 5 మాత్రము బ్రతుకగలవు. కోళ్ళు నీళ్ళమాదిరిగా తెల్లటి బైలు విసర్జించుచు వాంతి చేసికొనిన ఇదియే కోళ్ళ కలరాగా భావించవలెను. దీనిని పశువైద్య శాస్త్రవేత్తలు రాణీఖేత్ అందురు. ఇట్టి కోళ్ళకు ఎల్లగడ్డ రసములో బిందా తిలస్మాత్ రెండు చుక్కలు కలిపి వాడిన కోడి నిజముగా ఆరోగ్యమగును. నా 20 కోళ్లలో 15 కోళ్ళు బ్రతికినవి. కావున కోళ్ళ పెంపకములో అభిరుచిగలవారికి తమ కోళ్ళు నష్టపడకుండ ఈ బిందా తిలస్మాత్‌వల్ల లాభపడుదురని నా అనుభవమువల్ల తేలినది. ఈ విషయము నాపేర పత్రికల ద్వారా ప్రకటించగలరు. నా అడ్రసు క్రింద గలదు.

సర్కూపాల్ కాల్వన్ - బీతల్‌పూర్ - బిలాస్పూర్ జిల్లా (ఎం. పి)

కోళ్ళపెంచు అభిరుచిగల

వారికి ఈ శుభవార్త తెల్పుచున్నాము. ఒక తచ్చువెలగల అమోఘకరమైన ఈ బిందా తిలస్మాత్ ఎళ్ళవేళల ఎల్లచోట్ల ప్రతి దుకాణములో దొరకును లేక ఈ క్రింది అడ్రసుకు వ్రాసి తెప్పించుకొనుడు.

కార్ఖానా బిందాతిలస్మాత్ హైద్రాబాద్ (దక్షిణ)

మన దేశానికిగల విదేశీ బాకీ కొంత పూడ్చుకొనగలమని ఆర్థిక మంత్రి విశ్వాసం

న్యూఢిల్లీ, సెప్టెం 10

నూతన ఆర్థికమంత్రి టి-టి-కృష్ణమాచారి కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీ ఆర్థిక విషయాల సలహాకమిటీ సమావేశంలో మాట్లాడినప్పుడు రెండవ ప్రణాళికాకాలంలో అంచనా వేయబడిన రు.12 వందలకోట్ల విదేశీ నాణెపుకొరతను పూడ్చుకొనగలమన్న విశ్వాసాన్ని వెల్లడించారు.

విదేశీ నాణెపు ఈ కొరత ఏ విధముగా పూడ్చగలదో వివరములు వెల్లడింపక పోయినప్పటికి ఎగుమతుల హెచ్చింపు దిగుమతుల తగ్గింపుపై అధికంగా ఆధారపడవలసి రాగలదనుట సత్యము- ఇతర దేశాలతో చేసుకొనే వాణిజ్య ఒప్పందములు ఆ దేశపు వస్తువుల ఖరీదును భారత నాణెములోనే చెల్లించుకొనుటకు చేసుకొనుటవల్ల గూడా ఇట్టి లోటుతగ్గగలదు- ఈబిల్లులో ఈప్రాంతి పడికపైనే చేసుకొనబడిన ఒప్పందమువల్ల రు- 5 కోట్ల విదేశీ నాణెము మనకు మిగులుచున్నది- గత సంవత్సరం భారతదేశం ఈబిల్లు నుండి రు- 28 కోట్ల నరుకును దిగుమతి చేసుకొని ఆ దేశమునకు రు- 23 కోట్ల ఎగుమతి చేసినది.

భారతదేశపు విదేశీ నాణెపు మారక పరిస్థితి సమదేశపు ఉక్కు కర్మాగారముల ఉత్పత్తి హెచ్చింపువల్ల మెరుగుగా ఉండగలదు- ఈ కర్మాగారములకు అవసరమగు యంత్రపరికరాలకే రు-50నుండి 60కోట్లు కావలదు- వినప్పటికీ మన ఉక్కు సామగ్రిధరలు ఇతరదేశములతోపోటీ పడదగినవిగానే ఉండగలవు- కొత్తగా స్థాపింపబడే ఉక్కు కర్మాగారాలు 1958లో పూర్తి ఉత్పత్తిని అందుకొనగలవు- వీని ప్రభావం దిగుమతులపై పడగలదు- ఎగుమతులుహెచ్చగలవు. మూడవ ప్రణాళికాకాలంలో ప్రభుత్వం 18 మిలియన్‌టన్నుల ఉక్కును ఉత్పత్తిచేసే ఉద్దేశాన్ని కలిగిఉన్నది.

దేశపు ఆర్థికస్థితినిగూర్చి శ్రీకృష్ణమాచారి ప్రభుత్వం ఎక్కువధనాన్ని సమకూర్చుకొనగలదన్న విశ్వాసాన్ని కలిగి ఉన్నారు- ధరలస్థితిపై ప్రభుత్వ ఆందోళనను వీరు వ్యక్తంచేశారా ప్రభుత్వానికి వీటిని అదుపులోఉంచే శక్తిగలదని అన్నారు.

రైల్వే అధికారుల నిర్లక్ష్యము

జడ్‌చర్ల ప్రమాదంవల్ల వెల్లడి అవుతున్నదని శ్రీ సాంఘి

హైద్రాబాద్, సెప్టెంబర్10

మండల రైల్వే వినియోగదారుల సలహా కమిటీ సభ్యుడు జి-ఎల్-సాంఘి జడ్‌చర్ల సమీపంలో జరిగిన రైలు ప్రమాదాన్నిగూర్చి ప్రభుత్వం చేయు విచారణాంశాల ప్రకటించాలని కోరారు.

ఈ ప్రమాదం జరుగడానికి ముందుగా రైల్వే అధికారులకు కొన్ని హెచ్చరికలు, సూచనలు ఇవ్వబడినట్లు జాతీయపత్రికలలో ప్రకటించబడినవి- స్వయముగా నేను ఇక్కడి బ్రిడ్జీల పరిస్థితులగూర్చి సెంట్రల్ రైల్వే జనరల్ మేనేజరుకు వ్రాసి ఇంజనీరింగ్ డిపార్టుమెంటువారు శ్రద్ధతీసుకొనాలని కోరినాను- అవసరమైన జాగ్రత్తలన్నీ తీసుకొనబడుతున్నవని రైల్వే అధికారులు నాకు సమాధానమిచ్చిన రెండు నెలలలోగానే ఈ రెండవ ప్రమాదము జరిగినది అని సాంఘి తెలిపారు.

ఇదంతా జాగ్రత్త వహింపవలసిన రైల్వేఅధికారుల నిర్లక్ష్యమును చాటుతున్నది- కావున ప్రభుత్వం సమగ్రమైన విచారణ జరిపి కార్యములను వారిని శిక్షించాలి.

ప్రఖ్యాత సోవియట్ భూగోళ శాస్త్రవేత్త మృతి

మాస్కో, సెప్టెం 9

సోవియట్ భూగోళ శాస్త్రవేత్త, గణిత శాస్త్రజ్ఞుడు అయిన ఆటో స్మిడెట్ దీర్ఘకాలం వ్యాధి పీడితుడయి 65వ ఏట మరణించాడు. ఇతను ఉత్తర ధ్రువాన్ని విమానంపై చేరిన వారిలో ప్రథముడు.

"అధికారి" నాటక ప్రదర్శనం

ఇండియన్ నేషనల్ థియేటర్ వారిచే

హైద్రాబాద్, సెప్టెం 7

ఇండియన్ నేషనల్ థియేటర్ హైద్రాబాద్ శాఖ నిన్నటి రాత్రి బరకత్‌పూర ఆంధ్రయువతీ మండలి హాలునందు 'అధికారి' తెలుగు నాటకమును ప్రదర్శించిరి. ఈ ప్రదర్శనమునకు ముఖ్యమంత్రి శ్రీ బూర్గుల రామకృష్ణారావుగారు అధ్యక్షతవహించిరి- ఆంధ్ర ముఖ్యమంత్రి శ్రీ దామోదర సంజీవరెడ్డి, ఉపముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డి, ప్లానింగు మంత్రి శ్రీ కళాకాంకటరావు, విద్యుచ్ఛక్తి మంత్రి శ్రీ గౌతు లచ్చన్న, మరియు హయిద్రాబాదు ప్రదేశ్ కాంగ్రెసు కమిటీ అధ్యక్షులు శ్రీ జె.వి. నరసింగరావు గారలు కూడ హాజరైనారు.

నాటకాంతమున ప్రదర్శన డైరెక్టర్ శ్రీ ఎ.ఆర్. కృష్ణ నటీనటులను పరిచయముచేసి ఈనాటకము ప్రత్యేకముగా డా॥ సర్వేపల్లి రాధాకృష్ణన్ గారి జన్మదిన సందర్భములో ప్రదర్శింపబడినదనిరి.

శ్రీ బూర్గుల రామకృష్ణారావు గారు తమ ప్రసంగమునందు త్రిదర్శనపు స్థాయిని ప్రశంసించూనూ, భారత దేశము స్వాతంత్ర్యావతరణఅనంతరము సర్వతోముఖాభివృద్ధి గాంచిన దనియూ, లలితకళల అభివృద్ధికి నవీన దృక్పథము, జాతీయ ఔన్నత్యము అవసరమని భావించిరి. ఇండియన్ నేషనల్ థియేటరు ముఖ్యముగా వ్యవసాయ మంత్రి డాక్టర్ యం. చెన్నారెడ్డిగారి అధ్యక్షతను సాధించిన అభివృద్ధిని శ్లాఘించిరి. రచ్యన్ నాటకము ఆధారముగ తీసికొని తర్జుమాచేసిన శ్రీ గిడుతూరి సూర్యంగారి రచనాశక్తిని మెచ్చిరి. జారు చక్రవర్తి కాలమున రష్యాలోనున్న అసమానతి మన దేశములో లేనప్పటికి, అవినీతి పరిస్థితులు యింకా ప్రబలి యున్నవనియు, రామరాజ్య స్థాపన యింకా దూరములో నున్నదని ముఖ్యమంత్రి వాక్రుచ్చిరి. రంగ ప్రాముఖ్యమును గురించి మాట్లాడుచూ విద్యా, వినోదములకుతోడు నాటకములు సంఘసంస్కారము, విప్లవము కలుగచేయుట అవశ్యకమనిరి. నాటకములో కొంత అతిశయోక్తిహాస్యము కూడ అవసరమని ఉద్దేశించిరి. ఆంధ్రాంధ్రములో నాట్యశాల ఉన్నత స్థాయిని చేరుకొనగలదని కాంక్షిస్తూ ఇండియన్ నేషనల్ థియేటరుకు శుభాకాంక్షలు తెలిపిరి.

నాటకములో నాయకుడుగా శ్రీ పి. రామారావు, నాయికగా స్త్రీగర్లు హైస్కూల్ విద్యార్థిని కుమారి ఉషు, శ్రీమంత్రి శ్రీనివాసరావు దివాన్‌జీగ కౌశల్యముతో నటించిరి. ఖానింగా శ్రీసోమయాజులు, పోస్టుమాష్టర్‌గా శ్రీ కె. కామేశ్వరరావు, హెడ్‌మాస్టరుగా శ్రీ జి. కృష్ణమోహన్‌రావు, బ్రాహ్మణుల పాత్రధారులుగ శ్రీశ్యామ్‌సుందర్, సుబ్బారావు గారులు ప్రశంస నీయముగ అభినయించిరి. ఇతర నటీనటుల సహకారముతో నాటకము జయప్రదముగ నిర్వహింపబడినది. ఈ నాటకమును చూచిన వారికి రెండు సంవత్సరముల క్రితము హిందీలో విశ్వకవరసి థియేటరులో 'హుకూమత్ కా ఆధార్' అను పేరుతో ప్రదర్శింపబడిన నాటకము స్మరణకు వచ్చును.

అప్పర్ డివిజన్ గుమాస్తాల ఉద్యోగాలు

హైద్రాబాద్, సెప్టెంబర్ 10

హైద్రాబాదుతంతి, తపాలాలడైరెక్టరు కార్యాలయంలో అప్పర్ డివిజన్ గుమాస్తాల నియామకం కొరకు పట్టభద్రులనుంచి దరఖాస్తులు కోరుతూ స్థానిక వార్తా పత్రికలలో ప్రకటన చేయడమైనది. పైఉద్యోగాలకై అభ్యర్థుల ఎన్నిక కొరకు ఉర్దూ కూడా ఒక ప్రాంతీయ భాషగానే పరిగణింపబడుతుందని ఇందుమూలముగా తెలియజేయబడుతున్నది.

రేడియో

హైద్రాబాద్

411.0 మీటర్లు (730 కిలోసై)

బుధవారం, సెప్టెంబరు 12

ఉ॥ 6-50 సుప్రభాత్(రి) 7 00 తె,వా- 7-15 కార్యక్రమ వివరణ ఎ॥. భారతీబాయి 7-45 క,వా- 8-00 అం,వా- 8-15 హిం,వా- 8-30 రియాజుద్దీన్‌ఖాన్: ఖయాల్ ఘూర్జరీతోడి విలంబిత్, ద్రుత్ 9-00 ప్రసారనమాప్తి

మ॥ 12-30 వాద్యమాధురి (రి) 12-50 మ,వా- 1-00 రాగ్‌మంజరి(రి) 1-10 గానమంజరి(రి)1-50 తె,వా- 2-00 ప్రసారనమాప్తి

3 45 పాఠశాల కార్యక్రమం (ఆంగ్లం) 4-15 ప్రసారనమాప్తి

సా॥ 5-30 ఎ- నాగేశ్వరరావు: గీతావళి 5-40 స్థానిక ప్రకటనలు 5-45 సంగీతపాఠం 6-00 కన్నడ కార్యక్రమము 6-30 గ్రామసీమ గ్రామాభ్యుదయము: గ్రామసేవక్‌తో పరిచయము జానపదగేయం (రి) వార్తలు, అభిప్రాయాలు బజారు ధరలు, వాతావరణము 7-00 తె,వా- 7-15 గ్రామసీమ యయాతిచరిత్ర (మహాభారతము) పురాణము 7-30 సామవేదపఠనము వ్యాఖ్యాన సహితము (హిందీ) 7-45 క్రీడారంగం సమీక్ష (ఉర్దూ) 7-55 విరామ సంగీతము (రి) 8-00 ప్రహ్లాదభక్త విజయము (త్యాగరాజు) సంగీత రూపకము నిర్వహణ: వింజమూరి వరదరాజ అయ్యంగార్ 8-30 దేశీయ కార్యక్రమం ఢిల్లీనుండి ఆంగ్ల ప్రసంగం రిలే 8-50గీతావళి: ఎ.నాగేశ్వరరావు 9-00 అం,వా- 9-15 ఉ,వా- 9 30 ఉపద్రష్ట కృష్ణమూర్తి: వయోలిన్ 10-00 హిందుస్థాని సంగీతము ఎస్-నిఆర్- భట్, కె-జి- గిలడే (బొంబాయినుండిరిలే) 11-00 ప్రసారనమాప్తి.

ద్వితీయ పంచవర్ష ప్రణాళిక మహోత్సవము

హైద్రాబాద్, సెప్టెంబరు 10

ఫీడుల్లా షాహ్ ఉన్నతవిద్యాలయములో ద్వితీయ పంచవర్ష ప్రణాళిక మహోత్సవము అరణి శ్రీనివాసరావు గారి (ప్రధానోపాధ్యాయులు) అధ్యక్షతన జరిపిరి. పాఠశాల యందలి "క్రొత్తహాల్"లో ప్రణాళికకు సంబంధించిన చిత్రప్రదర్శనము గావించబడినది. ప్రధానోపాధ్యాయులు, శ్రీ మధుసూదనరావుగారు, శ్రీ మురళీధర శర్మగారు మరియు విద్యార్థి తెలుగు సాహిత్య సమితి కార్యదర్శియగు శ్రీ కూడా వెంకట రామారావుగార్లు ఉపన్యసించిరి. తెలుగు సమితినుండి అభినయ గేయములు తెలుగు, హిందీ నాటక ప్రదర్శనములు జరిగినవి.

బ్రిటన్‌చే ఆస్ట్రేలియాలో అణు ప్రయోగం

లండన్, సెప్టెంబర్ 9

వచ్చే మంగళవారంనాడు బ్రిటన్ దక్షిణ ఆస్ట్రేలియాలోని మరలింగ ప్రాంతంలో ఒక అణు బాంబును ప్రయోగిస్తుందని తెలుస్తున్నది.

సంతోష్ ట్రాఫీ విజేతలు

ఘన స్వాగతం

హైద్రాబాద్, సెప్టెం 9

సంతోష్ ట్రాఫీని గెలుచుకొని వచ్చిన రాష్ట్రఫుట్‌బాల్ జట్టుకు ఇక్కడ బ్రహ్మాండమైన స్వాగతం ఇవ్వబడింది. జాతీయ చాంపియన్ షిప్పుపోటీలలో రాష్ట్ర జట్టుసంతోష్ ట్రాఫీని, బొంబాయి జట్టును 4-1 గోలులతో ఓడించి. నెగ్గిన విషయం పాఠకులకు విదితమే! రాష్ట్ర ఐ-జి-పి, హైద్రాబాదు ఫుట్‌బాల్ సంఘ అధ్యక్షులు శ్రీ శివకుమార్ లాల్, రాష్ట్ర పోలీస్ కమీషనర్ శ్రీ సి. రంగ స్వామి అయ్యంగార్ గారలు బాంబల్లి స్టేషన్‌లో సంతోష్ ట్రాఫీ విజేతలకు స్వాగత మిచ్చారు.

14-9-56 నుండి గొప్ప విడుదల.

గొప్పపోరాటము, సాహసకృత్యములు, ఇంపైన సంగీతముతో నిండిన చిత్రము.

నిగార్ ఫిలిమ్స్ సమర్పించు

'గులామ్ బేగమ్ బాదషా'

తా; షిలారమణి, దిల్‌జీత్ డబ్లు. ఎమ్. ఖాన్ జానివాకర్,

ఒకే పర్యాయము:

స్టేట్ జియా ???

హైద్రాబాద్. మల్లేపల్లి. సికింద్రాబాద్.

(Trupix) గిరి ఫిలిమ్స్ కార్పొరేషన్.

4వ సంయుక్త వారము.

అద్భుత సాహసకృత్యములతో నిండిన వినోదరస చిత్రము.

శంకర్ ప్రొడక్షన్స్ "సదారమ"

(తెలుగు)

తారాగణం: ఎస్. జానకి, ముక్కామల, రేలంగి, కాశీక్.

ఎ. వి. ఎమ్. స్టుడియోలో నిర్మింపబడినది.

చిత్రా సికింద్రాబాద్. రాహత్ హైద్రాబాద్.

(Trupix) కర్నాటక ఫిలిమ్స్ విడుదల.

నేటిరాత్రి నేటిరాత్రి

రాణి పిక్చర్స్ 'ఆస్తిక్'

తారాగణం: సాహుమోదక్, పారో, మీనాక్షి, బి. ఎస్. వ్యాస్, రమేష్‌కుమార్, జోషి.

ఒకే పర్యాయము:

రాయల్ హైద్రాబాద్ & మినర్వా సికింద్రాబాద్.

లక్ష్మి గుల్బర్గా.

Trupix. శ్రీ సినీ కార్పొరేషన్ విడుదల.

నేటిరాత్రి నేటిరాత్రి

అల్ ఇండియా పిక్చర్స్

'అన్‌జాన్'

వైజయంతిమాల, ప్రదీప్‌కుమార్, జానీవాకర్.

జెమ్‌ఖుద్‌మహల్ కమల్

హైద్రాబాద్. హైద్రాబాద్.

రాజేశ్వర్ సికింద్రాబాద్.

మరియు మోహన్ ఔరంగాబాద్.

జనరల్ ఫిలిమ్స్ డిస్ట్రిబ్యూటింగ్ కం. రంజిత్ రాయ్‌చూర్.

Trupix విడుదల.

నేటిరాత్రి నేటిరాత్రి

మన గ్రామాల్లో సహజంగా కనిపించే..... డప్పుల కోలాటాలు మేజువాణీలు పెద్దపులి వేషాలు అనుపమ వారి ముద్దులిడ్డలో తొలిసారి చూడండి.

ఇంటిల్లవాది చూడవలసిన చిత్రం.

అనుపమ వారి

"ముద్దుబిడ్డ"

నటీనటులు: లక్ష్మీరాజ్యం, జమున, సూర్యకాంతం, నాగయ్య, జగ్గయ్య, సి. ఎస్. ఆర్, రమణారెడ్డి, కుటుంబరావు, మాస్టర్ వన్మ.

దర్శకత్వం: తిలక్. సంగీతం: పెండ్యాల.

సాగర్ ★ ప్యారడైజ్

హైద్రాబాద్. సికింద్రాబాద్.

రాజరాజేశ్వరి వరంగల్.

Cima నవయుగ రిలీజ్.

వాడపట్టువ్యాపారులు

గుబ్బాబుచ్చయ్యగారి
కాంకటేశం కమీషన్ ఏజంటు
టెలిఫోన్ నం. 4941
(కల్లూరు రోడ్లు)
హైదరాబాద్, 7-9-1956

120 పేర్ల పట్టా ఒక్కంటికి		
దొడ్డుబియ్యంకొ॥	51-0-0	52-8-0
సింబర్లు కొ॥	53-0-0	54-0-0
సాంబర్లు కొ॥	63-0-0	65-0-0
సూకలు	40-0-0	44-0-0
వరంగల్ సాంబకొ॥	64-0-0	66-0-0
కందులుపెద్దవి	47-0-0	50-0-0
కందులుచిన్నవి		45-0-0
మినుములు	55-0-0	60-0-0
సెనగలు	43-4-0	45-9-0
పెసలు	39-8-0	44-8-0
తెల్లజొన్నలు	48-0-0	52-0-0
పచ్చజొన్నలు	39-8-0	43-8-0
విరపకాయలు	200-0-0	237-0-0
దొడ్డుమిర్చి	170-0-0	185-0-0
పసుపు	80-0-0	95-0-0
పెసర్లు	84-0-0	86-0-0
ఉల్లిగడ్డ కొత్తది	6-0-0	9-0-0
చింతపండు కొ॥	50-0-0	61-0-0
కుసుములు	44-0-0	44-8-0
తెల్లనువ్వులు	110-0-0	118-0-0
ఇలాకిపలుకు (నం॥ 1. 3)		60-0-0
శోభనశక్కరి (నం॥ 3)		91-0-0
పెద్దకందిపప్పు		64-0-0
చిన్నకందిపప్పు	59-0-0	60-0-0
శనిపప్పు	50-0-0	54-0-0
పెసరపప్పు	52-0-0	54-0-0
మినుపపప్పు		86-0-0
లంకపిండి		45-0-0
ధనియాలు	75-12-0	82-8-0
పులువలు		26-0-0
యిప్పపలుకు		43-0-0

12 పేర్ల పణము		
జొన్నం	5-7-0	6-8-0
రుల్లిగడ్డ	7-0-0	8-8-0
వుల్లిగడ్డ తాతది	11-0-0	14-0-0
కల్కూనూలు		16-0-0
అలుగడ్డ		4-8-0

40 పేర్ల పణము		
పెయ్యి	120-0-0	140-0-0

పండి, బంగారు ధరలు

సముద్రాల రాఘవులు గారి
చంద్రయ్య దుకాణం,
సిద్ధంబర్ బజార్
టెలిఫోన్ నం. 4890.
హైదరాబాదు, సెప్టెంబర్ 7

బంగారం	102-0-0
అశోకచక్ర	102-8-0
నవరసు	67-0-0
కాండి 100 తు॥	172-0-0
డాలర్	1-12-0

ఇరాక్‌లో అత్యవసరస్థితి

మధ్యప్రాచ్య పరిస్థితి దృష్ట్యా

బాగ్దాద్, సెప్టెం 10

ఇరాక్ ప్రభుత్వం నిన్నటిదినం అత్యవసరస్థితిని ప్రకటిస్తూ ఒక ఆర్డినెన్సును జారీచేసినది. మధ్యప్రాచ్యంలో ఉద్రిక్తంగాఉన్న ప్రస్తుతస్థితిని దృష్టిలో ఉంచుకొని ఈ ఆర్డినెన్సు భద్రతాదృష్ట్యా జారీ చేయబడినదని అధికారవర్గాలు భావిస్తున్నాయి- ఈ ఆర్డినెన్సులోఇరాక్‌లో అత్యవసరపరిస్థితి విధ్వంసినదని ఏమీ పేర్కొనబడలేదు- ప్రభుత్వం ఇందుమాత్రం ఎట్టి పరిస్థితులనైనా ఎదుర్కొనడానికి సంసిద్ధం కావాలని హెచ్చరించినది- ఇరాక్‌లో ప్రస్తుతం పరిస్థితి ప్రశాంతంగానే ఉన్నది.

కమ్యూనిస్టుచైనాలో జెట్ విమానాల ఉత్పత్తి

హాంగ్‌కాంగ్, సెప్టెంబరు 10

కమ్యూనిస్టు చైనా జెట్ విమానాలను ప్రయోగపద్ధతిపై విజయవంతంగా నిర్మించగలిగినది. జెట్‌విమానాలు పెద్దపెట్టున చైనాచే త్వరలో ఉత్పత్తి చేయబడగలవు.

నిర్మించబడిన జెట్‌విమానాల పటిష్టత నాణ్యమునుగూర్చి కమ్యూనిస్టు చైనా ప్రభుత్వం సర్టిఫై చేసింది.

గ్రంథాలయాలకు కార్పొరేషన్ సహాయం

హైదరాబాద్, సెప్టెం 9

నగరంలోని పబ్లిక్ గ్రంథాలయాలు, పఠనమందిరాలు గ్రాంటులకై దరఖాస్తులు పంపే గడువు హయిద్రాబాదు మునిసిపల్ కార్పొరేషన్ సెప్టెంబర్ 15వ తేదీరకను పొడిగించినది.

బొగ్గుగని పనివారల గృహవసతి

కొత్తఢిల్లీ, సెప్టెం 10

బొగ్గుగని పనివారలకై భారత ప్రభుత్వంకొత్త గృహవసతిస్కీము కొరకానిని మంజూరుచేసినది. యీ స్కీముక్రింద వచ్చేఆయిదారు సంవత్సరాలలో 30 వేల రెండుగదుల ఇండ్లు బొగ్గుగని పనివారలకై కట్టబడుతవి- ఈఇండ్ల నిర్మాణానికయ్యే ఖర్చు పూర్తిగా బొగ్గుగని పనివారలనుండి వసూలుచేయబడుతుంది ఈనిధిలో గృహవసతి బాబాపై రు. 76 లక్షలు వసూలుచేయబడినవి.

2 వ వారము.
నేటి నుండి గురువారము వరకు
సా॥ 2-30 గం॥ ప్రత్యేక మ్యాటినీ-
విజయా ప్రొడక్షన్స్
పాతాళ - భైరవి
(తెలుగు) క్రొత్త కాపీ.
అశోక్ హైద్రాబాద్.
గమనిక: ఈ థియేటరునందు ప్రతిసోమవారము నుండి గురువారము వరకు ప్రత్యేక మ్యాటినీ గలదు.

6 వ సంయుక్త వారం
గురుదత్ వారి 'సి- ఐ- డి'
దేవానంద్, షకీల్, జానివాకర్, వహీదారెహమాన్.
ప్యాలెస్ అజంతా
హైద్రాబాద్. సికింద్రాబాద్.
Trupix విజయా రిలీజ్.

గురువారము 13వ తేదీనుండి విడుదల.
రతన్‌జ్యోతి వారి
'షేక్-ఛిల్లి'
తారలు శ్యామ, మహీపాల్, భగవాన్, మరియు ఆగ.
మినర్వా యాకుత్‌మహల్
సికింద్రాబాద్. హైద్రాబాద్.
తాజ్‌మహల్ మల్లేపల్లి.
(Trupix) శ్యామ్‌సుందర్ పిక్చర్స్ విడుదల.

గ్రామ వార్తలు

పిడుగుపాటుకు మరణం

పెద్దఅదిరాల, సెప్టెంబర్ 10

ఊరికి మైలు దూరమున నున్న రామలింగస్వామి దేవాలయ నిర్మాణమును చూడడానికి శ్రీ బాలరాం అనువ్యక్తి మరియొకనితో కలిసివెళ్ళిన సమయమున కొద్దిగా వర్షము కురియుచుండెను. వర్షమువల్ల అక్కడి పనివారు తదితరులు పరుగునా దేవాలయములో కూర్చుండిరి. అంతలోనే ఆకస్మికముగా పిడుగు దేవాలయంపైన పడుట వలన కూర్చున్న వారిలో మొదట బాలరాం వెంటనేమరణించెను. గుడిమాత్రంకొద్దిదెబరతేలేదు. (ఓ. వి.)

ప్రణాళికోత్సవం

వరంగల్లు, సెప్టెంబరు 10

కేంద్ర ప్రభుత్వ ఆదేశానుసారం జిల్లా ఆరోగ్య శాఖవారు పంచవర్ష ప్రణాళిక దినోత్సవాన్ని జరిపారు.

పంచవర్ష ప్రణాళిక క్రింద జిల్లా ఆరోగ్యశాఖవారు ఇంతవరకూ నిర్వహించిన పనులను ప్రజలకు విడమర్చి చెప్పుటకు ఆరోగ్యశాఖ యావత్ శిబ్బంది లారీలపై ఊరేగింపు జరిపి, హన్మకొండ, వరంగల్లులలోని ప్రముఖ వీధులగుండా బయలుదేరి పోయింది.

దవాఖానాలో మందుల కొఱత

మంచిర్యాల, సెప్టెం 10

మంచిర్యాలలోని ప్రభుత్వ దవాఖానాకు గత ఆరు మాసములనుండి మందులే రావడంలేదు. రోగులు చాలా బాధపడుతున్నారు. డాక్టరుగారిని మందుఅడిగితే "నన్నేంచేయమంటారు. పైనుండి మందులు రావడం లేదు" అంటారు. ఆరు మాసాలవండి మందులురానందున దవాఖానా పరిస్థితి పూర్తిగా అధ్వాన్నంగాఉంది. మందులు లేకుండా, డాక్టర్లు, కంపౌండర్లు వచ్చి రా ఏమిచేయగలరో అర్థం కావడంలేదు. ప్రభుత్వ అలక్ష్యానికి యిక్కడి ప్రజలు ఆశ్చర్యపడుతున్నారు. (ఓ.వి)

పాఠశాలకు విరాళము

నవాబుపేట, సెప్టెంబర్ 10

స్థానిక ఉపాధ్యాయ బృందము వారి ప్రోత్సాహముచే పాఠశాల బాలబాలికలకు మంచి నీటి సౌకర్యమునకు అవసరమైయున్న హాండ్ వాటర్ పంపుకు కావలసిన ఒక కొత్త డిల్‌పై హెడ్ భాగమును. శ్రీ మతి వి. వెంకటమాలతి భాయిగారు (మాజీజాగీర్దారిణి) విరాళముగా ఒసగిరి-

ద్వితీయ పంచవర్ష ప్రణాళికా దినోత్సవము

కల్వాల, సెప్టెంబరు 10

సెప్టెంబరు ప్రథమ వారములో ప్రాథమిక పాఠశాల విద్యార్థులు, స్కూల్‌కమిటి, పంచాయతికమిటీల సభ్యులు, గ్రామీణులందరు కలసి అతిప్రోత్సాహముతో ద్వితీయ ప్రణాళికా దినోత్సవ సందర్భంగా ఊరేగింపునిరిపిరి.

పాఠశాలా వరణములో శ్రీ యం. బుచ్చిరెడ్డి (పంచాయితీకమిటీ కార్యదర్శి)గారిచే పతాక వందనము జరుపబడినది! తదనంతరం విద్యార్థులకు మిఠాయిలు పంచబడినవి. బహిరంగ సభకు శ్రీ యం- బుచ్చిరెడ్డి గారు అధ్యక్షత వహించినారు. శ్రీ వి- కృష్ణయ్య ప్రధానోపాధ్యాయుడు ఉపన్యసించిరి. సాయంకాలము విద్యార్థుల ఆటల పోటీలు జరిగినవి.

రెండవ పంచవర్షప్రణాళికా సప్తాహం

గజపల్లి, సెప్టెం 10

గజపల్లిలో తాలూకా డెవలప్‌మెంట్ కమిటీ ఏర్పాటుచేసిన కార్యక్రమ ప్రకారము ప్రణాళికా సప్తాహము 8 నుండి 9 వరకు జరిగినది. పంచవర్ష ప్రణాళిక విజయవంతము కావలసినదిగా జయజయ ధ్వానములతో విద్యార్థుల ఊరేగింపు పట్టణమంతయు తిరిగి సప్తాహము జరుపుటకు నిర్మించబడి చక్కగా అలంకరించబడిన ప్రదర్శనశాలల వద్దకు వచ్చెను. భారత స్కౌట్ సమాజకార్యదర్శి, శ్రీ యం. వి చాదరిగారు ఉపన్యసించిరి. గజపల్లి ప్రభుత్వ వైద్యాలయాధికారి డాక్టర్ శేషగిరిరావు గారు పతాకోత్సవము జరిపిరి. గజపల్లి తాలూకా ఫార్మర్స్ యూనియన్ శ్రీమాన్ కార్యదర్శి పంతియన్.

దేవాలయానికి రోడ్డు నిర్మాణం

నల్గొండ, సెప్టెం 10

శ్రీఖుంబాళపు అచ్చయ్య గుప్తగారు. నల్లగొండ గుట్టపైనగల శ్రీ శ్రీ శ్రీ కాశీవిశ్వనాథస్వామి ఆలయంవరకు క్రిందినుండి పైకి స్వామి గుడివద్దకు రోడ్డు తనస్వంత ఖర్చుతో తయ్యారు చేయించుచున్నారు.

హిందీ ప్రేమీమండలి

కరీంనగరము, సెప్టెం 10

కరీంనగరంలోని హిందీ భాషాభిమానుల సమావేశము హైదరాబాదు హిందీ ప్రచార సంఘ కార్యదర్శి శ్రీ ఆంజనేయ శర్మగారి అధ్యక్షతన జరిగెను. స్థానిక హిందీప్రచారకుడు శ్రీ చంద్రభట్ట వీరభద్ర రావుగారు పట్టణములో జరిగిన హిందీ ప్రచార కార్య వివరమును తెలియజేసిరి.

శ్రీ కె. ఆనందరావు, శ్రీ మేడేపల్లి ఆంజనేయశాస్త్రిగారలు, హిందీ ప్రాముఖ్యతనుగూర్చి యుపన్యసించిరి.

ఆంధ్ర భాషా నిలయములోలో "శ్రీ ఆంజనేయశర్మ"గారి యధ్యక్షతన జరిగిన సభలో స్థానిక హిందీ ప్రేమీమండలి కార్యనిర్వాహక వర్గము నెన్నుకొనిరి. అధ్యక్షులు- డా. వి. పార్థసారథి, ఉపాధ్యక్షులు- శ్రీమతి రంగమ్మ, ఓబుల రెడ్డి, కె. వి. నరసింగరావు, కార్యదర్శి- శ్రీ జె. గౌతమ్, సహాయ కార్యదర్శులు- శ్రీ వీరభద్రరావు, కాగలక్ష్మమ్మ, సభ్యులు. శ్రీ జె. దుర్గారావు గారు, డి. హనుమంతరావు, కె. హనుమంతరావు, వి. పి. ప్రభుదాస్, యస్. జి. కాంతయ్య.

హైద్రాబాద్ గ్రామాధికారుల సంఘం

హైద్రాబాద్, సెప్టెం 10

ఈనెల 22,23 తేదీల్లో జిల్లా కరీంనగర్ పట్టణములో (శ్రీ రామ మందిరము) గ్రామాధికారుల సంఘ సర్వసభ్య సమావేశము జరగును

డి. బి. ఆర్. మిల్లు వర్కర్సు యూనియన్

హైద్రాబాద్, సెప్టెం 10

డి. బి. ఆర్. మిల్లు వర్కర్సు యూనియన్ పక్షమున, దగ్గరదగ్గర, వెయ్యి మంది కార్మికులతో కూడిన ఒక పెద్ద ఊరేగింపు, డి. బి. ఆర్ మిల్లునుండి బయలుదేరి, కింగ్సువే, జనరల్ బజార్ మొదలగు ముఖ్య వీధులగుండా పోతూ, మిల్లు మేనేజింగ్ ఏజంటు, శ్రీ గోపీకిషన్ మాలానిగారి అధీనమునకు చేరింది ఊరేగింపులో ఐ.యన్.టి.యు.సి. జంటాబాద్, 'బోనసు సమస్య త్వరగా పరిష్కరించబడాలి' బోలీతో సమానంగా కల్దార్ జీతాలిచ్చాలి అనే నినాదాలిచ్చబడినవి. ఊరేగింపునకు ఐ.యన్.టి.యు.సి. కార్యదర్శి మరియు డి.బి.ఆర్. మిల్లు వర్కర్సు యూనియన్ అధ్యక్షులగు, శ్రీ కె. సుందర్శన్‌గారు నాయకత్వం వహించినారు.

శ్రీ వి. అర్జున్‌రావు, అచ్చయ్య, జహాంగీర్ ఇబ్రాహీం, జీలాని, మాణిక్యం మరియు షహీద్‌ఖాన్‌తో కూడిన రాయబారవర్గం ఒకటి, శ్రీ. కె. సుందర్శన్ గారితోసహా మేనేజింగ్ ఏజెంటుతో కలిసెను.

తరువాత కర్బలా మైదానమున బహిరంగ సమావేశము జరిగెను.

అదేరోజు రాత్రి ఇంకొక ఊరేగింపు డి.బి.ఆర్. మిల్లునుండి బయలుదేరి, గాంధి మహాత్ము రోడ్డుగుండా పోతూ, పార్కు లేనువద్దగల గాంధిజీ, విగ్రహమువరకు చేరెను. అచట ఒక బహిరంగ సమావేశము జరుపబడెను.

డి. 5-9-56 రోజున డి.బి.ఆర్. మిల్లు కార్మికుల ఒక ఊరేగింపు, మిల్లునుండి బయలుదేరి, హైద్రాబాద్ నగర ముఖ్య వీధులగుండా పోతూ, గాంధిభవనం చేరెను. ఊరేగింపునకు శ్రీ వి. అర్జున్‌రావు నాయకత్వం వహించిరి.

నిర్బంధ పొదుపుఉద్యమానికి సంబంధించిన క్లెయిముల స్వీకారం

హైద్రాబాద్, సెప్టెం 10

కంటోన్మెంట్ సేవింగ్స్ డిపాజిట్లకు చెందిన ఇన్‌ఛార్జి అధికారి నిర్బంధ పొదుపు ఉద్యమానికి సంబంధించిన క్లెయిములను 1956 అక్టోబర్ 10 వ తేదీ పగలు 12 గంటలవరకు స్వీకరిస్తారు. నిర్ణీతగడువు తరువాత వచ్చే క్లెయిములు స్వీకరించబడవు. ఈ విధముగా క్లెయిములు చేయబడని పక్షంలో ప్రభుత్వ అకౌంట్లకు జమ కట్టబడును.

ఆంధ్రప్రదేశ్‌కు 12 గురు జడ్జీలు

ఆంధ్రనుండి 6 గురు,
హైద్రాబాదు నుండి
6 గురు ఉంటారట

హైదరాబాదు, సెప్టెం 10

ఆంధ్రప్రదేశ్ హైకోర్టులో 12 గురు న్యాయమూర్తులు ఉంటారనీ, అందు ఆరుగురు ఆంధ్రకు, ఆరుగురు హయిద్రాబాదుకు చెందిన వారై ఉంటారనీ తెలుస్తున్నది. న్యాయమూర్తుల గరిష్ఠ సంఖ్య 15గా నిర్ణయించబడింది.

ఆంధ్రప్రదేశ్ ప్రధాన న్యాయమూర్తిగా నియమించబడిన ఆంధ్ర ప్రధాన న్యాయమూర్తి శ్రీ కోకా సుబ్బారావు గారు ఆంధ్ర తెలంగాణాల శీఘ్రీకరణ దృష్ట్యా న్యాయవ్యవస్థ పునర్నిర్మాణం సందర్భంలో సెప్టెంబర్ 15వ తేదీన హయిద్రాబాదు వస్తున్నారు.

ప్రధాన న్యాయమూర్తి కంటె ఆంధ్ర హైకోర్టు రిజిస్ట్రార్, చీఫ్ ఇంజనీర్ ఉంటారు- చీఫ్ ఇంజనీర్ హయిద్రాబాదు హైకోర్టును పరిశీలించి విస్తృత హైకోర్టుకు ప్రస్తుత భవనం సరిపోయేదీ లేనిదీ పరిశీలిస్తారు.

కార్మికుల వేతనాల స్థాయి పునఃపరిశీలన

ప్రభుత్వ ప్రకటనకు
మహాదేవ్ సింగ్ హర్షం

హైద్రాబాదు, సెప్టెం 10

హైద్రాబాద్ రాష్ట్రోద్యోగుల సంఘ అధ్యక్షుడు శ్రీ బి-ఎస్-మహాదేవ్‌సింగ్ నిన్నటి ప్రభుత్వ ప్రకటనపై వ్యాఖ్యానిస్తూ మరో స్వతంత్ర కమిటీద్వారా కార్మికుల వేతనాల వ్యవస్థను పునఃపరిశీలించడం అవసరమని ప్రభుత్వం గుర్తించినందుకుహర్షం ప్రకటించారు.

అయితే వేతనాల సంఘాలతోగల అనుభవం దృష్ట్యా కార్మికులు కొత్త సంఘాల్ని విశ్వసించలేరని ఆయన న్నారు- ప్రభుత్వం కంటె కార్మికులందరికీ వేతనాల్ని హెచ్చించి, ఆ పెనుక రాష్ట్రం వెలుపలి అనుభవజ్ఞుడైన ఒకవ్యక్తిగల ట్రిబ్యునల్ పరిష్కారానికి ఈ సమస్యను విడువాలని ఆయనన్నారు.

అవసర సర్వీసుల పనిని నిరోధించడం కార్మికుల ఆశయంకాదని, సమ్మెవలన ప్రజలఆరోగ్యానికి నష్టం వాటిల్లితే కార్మికులే కొందరు వెళ్ళి పనిని నిర్వహించగలరని ఆయన నన్నారు.

మద్దూరి, గిరిల అభ్యర్థన

ఎ-హెచ్-టి-యు-సి- అధ్యక్షుడు శ్రీ మక్దూం మొహియుద్దీన్, హైద్రాబాద్ రాష్ట్ర ముద్రణ సంఘ ఉపాధ్యక్షుడు శ్రీ ఎస్-బి- గిరి కార్మిక సంఘాల సమావేశం ఎన్నుకొన్న సమ్మె చర్యాసంఘసభ్యుల పేరుతో ఒక ప్రకటనచేస్తూ పారిశ్రామిక సంస్థలలోని అందరు కార్మికులకూన బోనస్ 25 శాతం శాశ్వతిక సమాయాన్ని చేసి మునిసిపల్ పనివారలకు కనీసవేతనాల కమిటీ సిఫార్సులిన్ అమలు జరపవలసిందిగా ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

రాష్ట్రవిభజనకు ముందుగనే వేతనాల ఘనీభవ్యపరిశీలనకు ఒక స్వతంత్ర కమిటీని ఏర్పాటుచేయవలసిందిగా వారు ప్రభుత్వాన్ని కోరారు- మరో కార్య కార్మికుల్ని సంతృప్తి పరచలేదన్నారు.

హోలీని కల్దారులో మార్చుటకు సదుపాయాలు

హైద్రాబాదు, సెప్టెంబర్ 10

రాష్ట్రంలో ఇప్పటికి కూడా చాలా హోలీ కరెన్సీ చెలామణిలో వున్నది. హోలీ కరెన్సీ పూర్తిగా ఉపసంహరించబడడానికై 1956 సెప్టెంబరు 30 వ తేదీ చివరి తేదీగా నిర్ణయించబడింది. ఈ తేదీ దగ్గర పడుతున్నది. కాబట్టి హోలీ కరెన్సీని కల్దారు కరెన్సీలోకి మార్చుకోవడానికై హైద్రాబాదు ప్రభుత్వం హైద్రాబాద్ స్టేట్ బ్యాంకులోనూ దాని శాఖలన్నింటిలోనూ, జిల్లా ట్రెజరీలు, సబ్ ట్రెజరీలన్నింటిలోనూ సదుపాయాలు కల్పించింది.

కాశ్మీర్ ప్రధాని ఢిల్లీరాక

నెహ్రూ ప్రభృతులతో చర్చలు

న్యూఢిల్లీ, సెప్టెం 10

కాశ్మీరు ప్రధాని శ్రీ బక్షీ గులాం మహ్మద్ విమానంలో శ్రీనగర్ నుండి నేటి సాయంత్రం యిక్కడికి వచ్చారు.

ఆయన ఢిల్లీలో ఉండే నాలుగు రోజులలో ప్రధాని నెహ్రూ తదితర భారత ప్రభుత్వాధి నేతల్ని కలసి కాశ్మీరు పరిస్థితిని చర్చిస్తారు.

ఇరాక్‌లో అత్యవసర పరిస్థితి

అధికారికంగా ప్రకటించబడిన వైనం

న్యూఢిల్లీ, సెప్టెం 10

మధ్యప్రాచ్యంలోని పరిస్థితి ఫలితంగా ఇరాక్ అంతటా అత్యవసర పరిస్థితి తలెత్తినట్లు నేడు బాగ్దాద్‌లో అధికారికంగా ప్రకటించబడినట్లు మధ్యప్రాచ్య వార్తానంస్థ తెలియజేస్తున్నది.

45 రాజ్యాల సూయజ్ సమావేశాన్ని జరపాలనే వాంఛ కాన్ని ఈజిప్టు ప్రెసిడెంటు నాసర్ పునరుద్ఘాటించినట్లు ఈవార్తానంస్థ పేర్కొన్నది. ఈవిషయమై టిఓకకమిటీ ఏర్పాటయిందనీ, కాలువను ఉపయోగించే దేశాల కాలూకు తెయిలో ప్రతినిధులు సంప్రతించబడుతున్నారనీ పేర్కొనబడింది.

సౌదీ అరేబియాలో నెహ్రూ పర్యటన

శ్రీ కొత్త రఘురామయ్య ప్రభృతులతో సహా

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 10

ప్రధాని నెహ్రూ సౌదీ అరేబియా రాజు ఆహ్వానంపైఆదేశానికి బయలుదేరినప్పుడు ఆయన వెంట విదేశాంగ వ్యవహారాల మంత్రి డా॥ సయ్యద్ మహ్మద్, విదేశాంగ శాఖ కార్యదర్శి డా॥ ఎస్ జక్ ఉస కార్యదర్శి శ్రీ యూనస్ పార్లమెంటు సభ్యులు శ్రీ కొత్తరఘురామయ్య, డా॥ సాకత్ అన్సారీ (కాం), శ్రీ బి. సి. ఘోష్ (పి. ఎస్. పి) ఉంటారు.

సెప్టెంబరు 24 న బయలుదేరి 27 కు శ్రీ నెహ్రూ తిరిగి ఢిల్లీ చేరుకుంటారు.

నవ సమాజ నిర్మాణం

విద్యార్థులకు సర్దార్ గారు లచ్చన్న ఉద్బోధ

హైద్రాబాదు, సెప్టెం 10

ప్రస్తుత సమాజాన్ని విశాల భావాలతో సుహృద్భావంతో వైభవోపేతంగా పునర్నిర్మించడానికి విద్యార్థి లోకం కృషిచేయాలని గత శుక్రవారంనాడు విదేశవస్త్రాని కళాశాల తెలుగు సారస్వత సమితికి పారితోషికోత్సవం కావిస్తు ఆంధ్ర ప్రభుత్వ విద్యుచ్ఛక్తి శాఖ మంత్రి సర్దార్ గారు లచ్చన్న ఉద్బోధించారు.

ప్రజల మధ్య సుహృద్భావాన్ని సాధించడానికి సారస్వతం ఒక శక్తిమంతమైన ఉపకరణం. నిర్మాణాత్మకమైన ఆలోచనను, నైతికతను సమాజంలో సృష్టించేందుకు సారస్వతానికి బహువిధ శాక్యతలున్నాయని సర్దార్ గారు లచ్చన్న అన్నారు.

విద్యార్థులు రాజకీయాలకు దూరంగాఉండాలి. అంత మాత్రాన వారు ప్రస్తుత స్థితిగతులను తెలుసుకోరాదని ఎక్కడాలేదు. విద్యా సంస్థల్లో కాము ఉన్నంతవరకు ఎంతగా విజ్ఞానాన్ని సంపాదించ గలిగితే అంతా సంపాదించాలి అని శ్రీ లచ్చన్న అన్నారు.

కళాశాల తెలుగు లెక్చరర్ శ్రీ పేటూరి ఆనందమూర్తి మంత్రిని ఆహ్వానించారు.

వినోద ప్రదర్శనలతో సభ ముగిసింది.

చాదర్ ఘాటు కళాశాల

తెలుగు సారస్వత సమితి సారస్వతోత్సవము 11-9-56 మంగళవారము మధ్యాహ్నము ఒంటి గంటకు శ్రీ జి. వి. వెంకట సుబ్బారావు, బి. యస్- సి, యం. యల్ లా కాలేజి ప్రిన్సిపాల్, గారిచే జరుపబడును-

స్టాండర్డ్ బ్యాటరీలు
కొనేవారి సంఖ్య
ఏటేటా అధికాధికమవుతోంది
మీరూ, మీ కారు లేక లారీకు 'స్టాండర్డ్' బ్యాటరీనే ఎన్నుకొనండి.
భారతదేశములో లెడ్-ఆసిడ్ బ్యాటరీలను తయారుచేయుటలో చాల పెద్ద స్వదేశీ కంపెనీ

ప్రకటన

హైద్రాబాద్ మున్సిపల్ కార్పొరేషన్

దినపత్రికలలో వివరించబడిన విషయం సెప్టెంబర్ 12వ తేదీ, బుధవారం సాయంత్రం 4 గంటలకు కార్పొరేషన్ హాలులో పర్యవేక్షించబడగలదు.

9. మున్సిపల్ కౌన్సిలర్ శ్రీ గోపాల్‌రావు చేసిన ప్రతిపాదన ననుసరించి ఆస్పత్రాయిలన్ను నగరంలో విధించడానికి ముందు ఆ విషయాన్ని ఒక అడ్‌హాక్ కమిటీని నియమించి దాని పర్యవేక్షణకు వదలివేసి ఆ కమిటీయొక్క అభిప్రాయాన్ని పునరాలోచించబడుతుంది.

సం॥ ప్రేమ్‌చంద్
మున్సిపల్ కార్యదర్శి

ప్రకటన

నా క్లయింట్స్ అగు స్వధర్మ స్వరాజ్యసంఘము (ఆర్థడెక్స్ నేషనల్ లీగు) లిమిటెడ్ మద్రాసు వారు సికింద్రాబాద్ పద్మారావునగర్ దానికే వాల్కర్‌టౌన్‌లో గల బంగ్లా నెం. 10, దాని చుట్టుగల కాంపౌండులోని స్థలము కొనుటకుగాను సికింద్రాబాద్ వాల్కర్‌టౌన్ కాపురస్తులు సి. లక్ష్మణ్ రావు వల్దు సి. బి. షణ్ముగ మొదలియార్ గారిలో 5-8-1956 తేదీన ఎగ్రిమెంటు వ్రాయించుకొనియుండిరి.

పై నుదహరించిన బంగ్లా అమ్మకమునై ఎవరికయిన ఎట్టి ఆక్షేపణలు, తాకట్టు అమ్మకము లేక ఏవిధమయిన అధికారము లున్నయెడల ప్రకటన తేదీ నుండి 15 రోజులలోపు యీ క్రింద నుదహరించినవారికి తెలియజేయవలెను. యీ గడువులోపు ఆక్షేపణలు చేరనియెడల మా క్లయింట్స్ డబ్బు చెల్లించి రిజిష్టరు చేయించుకొనగలరు. తదుపరి ఎడి ఆక్షేపణలు వచ్చినయెడల అంగీకరింపబడవు.

ఇట్లు
వై. శివరామశాస్త్రి
అడ్వొకేట్.

తే॥ 9-9-1950.
గాలిగూడచమన్,
హైద్రాబాద్-(ద)

Edited, Printed Published by N. Narotham Redd M.A. at the Golkonda Publications Ltd., Hyderabad